కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : గురువారం 5 సెప్టెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 153, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



## మోదీ బ్రూనై, సింగపూర్ పర్యటన

సింగపూర్‌లో మోదీకి ఘన స్వాగతం.. డోలు వాయించిన ప్రధాని



2

జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా

## పునరుద్ధరణకు కృషి




నష్టం వివరాలు నిర్ణీత

## ప్రొఫార్మాలో పంపండి

**అందుబాటులో 1345 కోట్ల ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులు**

**సీఎస్‌కు కేంద్ర హోంశాఖ లేఖ**

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4(నిఘా న్యూస్) తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర హోంశాఖ లేఖ రాసింది. తెలంగాణలో వరద నష్టం వివరాలు నిర్ణీత ఫార్మాట్లో తక్షణమే పంపాలని కేంద్ర హోమ్ శాఖ సూచించింది. 1345 కోట్ల రూపాయల ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులు ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని కేంద్రం వెల్లడిరచింది. వరదల్లో సాయం చేసినందుకు ఇప్పటికే 12 ఎన్‌డీఆర్‌ఎఫ్ దళాలు, రెండు హెలికాప్టర్లు పంపించినట్లు కేంద్ర హోం శాఖ వెల్లడిరచింది. ఎస్డీఆర్‌ఎఫ్ నిధికి కేంద్రం వాటా నిధుల విడుదలకు తక్షణమే వివరాలు పంపాలని కేంద్రం ఆదేశించింది. జూన్‌లో 208 కోట్ల రూపాయల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి వినతి రాలేదని ఈ సందర్భంగా కేంద్రం తెలిపింది. ఇది వరకు ఖర్చు చేసిన వాటి యుటీల్కెజేషన్ సర్టిఫికెట్స్, వరద నష్టం వివరాలు పంపాలని కోరింది. వరద నష్టం వివరాలను ఎప్పటికప్పుడు రోజువారిగా పంపాలని తెలంగాణ ప్రభుత్వం ప్రధాన కార్యదర్శికి రాసిన లేఖలో కేంద్ర హోంశాఖ కోరింది.

బుడమేరు కబ్జాలతోనే...

# విజయవాడ మునిగింది

**యుద్ధ ప్రాతిపదికన బురద తొలగింపు పనులు**





- నిరంతరంగా శ్రమిస్తున్న పారిశుధ్య సిబ్బంది
- వీధుల శుభ్రం కోసం 2,100 మంది
- వ్యాధులు ప్రబలకుండా 62 మెడికల్ క్యాంపులు
- 179 మంది సీనియర్ అధికారులకు ఇన్‌ఛార్జులుగా బాధ్యతలు
- బాధితులకు నిరంతరాయంగా ఆహారం, నీటి సరఫరా
- వైకాపా బురద రాజకీయాలపై ఆగ్రహం
- వరద ప్రాంతాల్లో పర్యటించాలని అమిత్‌షాకు వినతి
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు వెల్లడి

విజయవాడ సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్) వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. సిబ్బంది నిరంతరాయంగా పనిచేస్తున్నారని, అధికారులు కూడా అక్కడే ఉండి పర్యవేక్షస్తున్నారని అన్నారు.విజయవాడలో బుధవారం ఆయన విరీడియాతో మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి అవసరమొచ్చినా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బురద తొలగింపు పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. 62 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2,100 మంది పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వందకుపైగా ఫైరిరజన్లు సహాయక చర్యలో పాల్గొన్నాయని, పొక్లెయిన్లు, టిప్పర్ల ద్వారా వేస్టేజ్‌ను తరలిస్తున్నామని తెలిపారు. సహాయచర్యల్లో 32 మంది ఐఏఎస్‌లు పనిచేస్తున్నారు. 179 సచివాలయాలకు 179 సీనియర్ అధికారులకు ఇన్‌ఛార్జులుగా పెట్టాం. ఎవరైనా చనిపోతే మృతదేహాలను బంధువులకు అప్పగిస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం అందించాలని ఆదేశాలిచ్చాం. మంగళవారం 9,09,191 ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశాం. బుధవారం ఇప్పటి వరకు 6లక్షల ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశాం. 8.50 లక్షల వాటర్ బాటిళ్లు, 3లక్షల లీటర్ల పాలు, ఐదు లక్షల బిస్కెట్ ప్యాకెట్లు అందించాం. ఐదు లక్షల మందికి భోజన ఏర్పాట్లు చేశాం. గర్భిణిలకు ప్రత్యేక వైద్యం అందించాలని ఆదేశాలిచ్చామని వివరించారు. విజయవాడకు బుడమేరు ప్రధాన సమస్యగా తయారైంద న్నారు. ప్రధానంగా ఆక్రమణల కారణంగా అది పంజా విసిరిందన్నారు. చిన్న చిన్న వాగులన్నీ ..మిగతా 2లో

ఏపీలో నష్టం అంచనాకు

## కేంద్ర బృందం

**ఎక్స్ వేదికగా**

**కేంద్రమంత్రి అమిత్ షా వెల్లడి**



న్యూఢిల్లీ సెప్టెంబర్ 4(నిఘా న్యూస్) భారీ వర్షాలు, వరదలతో ఏపీలో నెలకొన్న పరిస్థితిపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న వరద పరిస్థితిని కేంద్రం నిశితంగా పరిశీలిస్తోంద న్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తక్షణ సాయం కోసం సిఫారసులు చేసేందుకు నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు 'ఎక్స్' వేదికగా తెలిపారు. కేంద్ర విపత్తు నిర్వహణ శాఖ అదనపు కార్య దర్శి సారథ్యంలో నిపుణులతో కూడిన బృందాన్ని కేంద్ర హోంశాఖ ఏర్పాటు చేయగా ఈ టీం వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి వరద నిర్వహణ, రిజర్వాయర్ నిర్వహణ, డ్యామ్ భద్రత తదితర అంశాలపై సిఫార్సులు చేస్తుందని పేర్కొన్నారు. భారీ వరదలతో విజయవాడ సహా పలు ప్రాంతాల ప్రజలకు అంతులేని కష్టం వాటిల్లింది. ఈ విపత్తునుంచి కోలుకొని సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డుతోంది. వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన కొనసాగిస్తోంది. ప్రజలకు పెద్ద ఎత్తున ఆహారం, ..మిగతా 2లో




ఇక నాణ్యమైన నందిని నెయ్యితో

# లడ్డూల తయారీ

**మరింత రుచికరంగా తయారు చేసేలా చర్యలు**

**కర్నాటక మిల్క్ ఫెడరేషన్ నందినితో టీటీడీ ఒప్పందం**

**లడ్డూ తయారీలో మరింత నాణ్యత పాటిస్తామన్న జేఈవో**

తిరుమల, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్) శ్రీవారి భక్తులకు మరింత రుచికరమైన లడ్డూ ప్రసాదాలు అందించేందుకు నాణ్యమైన ఆవు నెయ్యి కొనుగోలు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు చెప్పారు. తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ గోడౌన్ వద్ద ..మిగతా 2లో

## కాంగ్రెస్‌లో చేరిన వినేశ్ ఫోగట్

**రాహుల్ సమక్షంలో బజరంగ్ పునియా కాంగ్రెస్‌లో చేరిక**

**హర్యానా ఎన్నికల్లో పోటీకి రాహుల్ ఆఫర్**




2

# తెలంగాణలో మళ్లీ వానలు

**ఏజెన్సీ ప్రాంతాల్లో క్షణక్షణం భయం భయం**



హైదరాబాద్ సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్) కుండపోత వర్షాలకు వర్షాలకు ఏజెన్సీ ప్రాంతాల్లో రాకపోకలు స్తంభించగా జనజీవనం అస్తవ్యస్తమైంది. వరద తాకిడికి ఎక్కడికక్కడ రోడ్లు ధ్వంసమయ్యాయి. కుంటలు, చెరువుల్లోకి పరిమితికి మించి నీరు చేరడం వల్ల మత్తడి దూకుతున్నాయి. మరో రెండు రోజులు వర్షాలు పడతాయన్న వాతావరణ శాఖ సమాచారంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మొన్నటి వరకు వర్షాల కోసం ఎదురుచూసిన జనం వాటి పేరు వింటేనే జంకుతున్నారు. ఏకధాటి వానలకు ములుగు, యాదాద్రి జిల్లాల్లో వరదల ధాటికి ఇద్దరు వృద్ధులు మృతి చెందారు. రాష్ట్రంలో జోరు వానలకు ప్రజలు ఇబ్బందులతో అల్లాడిపోతున్నారు. నిర్మల్ జిల్లా ముధోల్‌లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ప్రధాన రహదారి చెరువును తలపించింది. మంచిర్యాల, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. బెల్లంపల్లి రీజియన్‌లోని ఇందారం, శ్రీరాంపూర్, మందమర్రి, కైరిగూడ, రామకృష్ణాపూర్‌లోని ఉపరితల గనుల్లో ..మిగతా 2లో



ధ్వంసమైన రైల్వే ట్రాక్‌ల

## పునరుద్ధరణ

**విజయవాడ-సికింద్రాబాద్ మధ్య రైళ్ల రాకపోకలు**

2

హైడ్రా పేరుతో

## వసూళ్లకు పాల్పడితే జైలుకే

**హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక**

**అమీన్‌పూర్‌లో బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్**



హైదరాబాద్ సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్) హైడ్రా పేరుతో బెదిరింపులు, వసూళ్లకు పాల్పడితే జైలుకు పంపిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. సామాజిక కార్యకర్తల ముసుగులో బిల్డర్లను బెదిరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. హైడ్రాలో ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నట్లు బెదిరిస్తున్నారని చెప్పారు. తమ విభాగాన్ని నీరుగార్చే ప్రయత్నాలు, తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైడ్రా పేరుతో డబ్బు కావాలని ఒత్తిడి చేస్తే స్థానిక పోలీస్‌స్టేషన్, ఏసీబీకి ఫిర్యాదు చేయాలని రంగనాథ్ సూచించారు. సంగారెడ్డి జిల్లా అవిరీన్‌పూర్‌లో డబ్బు వసూళ్లకు పాల్పడిన విప్లవ్‌ను పోలీసులు అరెస్ట్ చేసినట్లు చెప్పారు. సోషల్ వర్కర్ ముసుగులో హైడ్రా పేరు చెప్పి రూ. 20 లక్షలు ఇవ్వాలని బిల్డర్లను డిమాండ్ చేసిన వ్యక్తిపై అవిరీన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా అవిరీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో సాయివిల్లాస్ రోడ్డులో ఎంసీ ఆర్ఓ ప్రాజెక్ట్ పేరుతో ..మిగతా 2లో

లోకేశ్‌కు బుడమేరు రక్షణ

## బాధ్యతల పర్యవేక్షణ



**వరదప్రాంతాల్లో అంబులెన్సులు**
**ప్రతి గ్రామ సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్**
**ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసరాలు**
**మంత్రులు, అధికారులు, కలెక్టర్లతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్**

2

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

**ముగ్గురు హైదరాబాదీలు సహా నలుగురు మృతి**
**కార్‌పూల్ యాప్‌లో వాహనం బుక్‌చేసిన బాధితులు**
**టెక్సాస్‌లోని అన్నా యూఎస్ రూట్ 75 వద్ద ప్రమాదం**
**ముగ్గుర్ని హైదరాబాద్‌కు చెందిన యువకులుగా గుర్తింపు**



2

# ఏపీలో నష్టం అంచనాకు కేంద్ర బృందం

మొదటి పేజీ తరువాయి...

నిత్యావసరాలను అందిస్తున్నారు. వరద బాధితుల సంఖ్య 6.44లక్షలకు చేరగా, వీరిలో 42,707 మందిని 193 సహాయక శిబిరాలకు తరలించారు. ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 63వేల కుటుంబాలకు నిత్యావసరాలను పంపిణీ చేసేందుకు అధికారులు గుర్తించారు. మరోవైపు, భారీ వర్షాలతో ఏపీ, తెలంగాణలో భారీగా నష్టం వాటిల్లిన నేపథ్యంలో వెంటనే ఏరియల్ సర్వే నిర్వహించాలని కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి కేంద్ర హోం మంత్రి అమిత్ షా దృష్టికి తెచ్చారు. దీనిపై అమిత్ షా సానుకూలంగా స్పందించారు. కేంద్రమంత్రి ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల బృందం తెలుగు రాష్ట్రాల్లోని దెబ్బతిన్న ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేయనున్నట్లు సమాచారం.

# కాంగ్రెస్‌లో చేరిన వినేశ్ ఫోగట్

**రాహుల్ సమక్షంలో బజరంగ్ పునియా కాంగ్రెస్‌లో చేరిక**

**హర్యానా ఎన్నికల్లో పోటీకి రాహుల్ ఆఫర్**

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4(నిఘా న్యూస్) రెజ్లర్లు వినేష్ ఫోగట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. బుధవారం మధ్యాహ్నం ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కలిశారు. హర్యానా ఎన్నికల సమయంలో వినేష్, పునియా కాంగ్రెస్‌లో చేరడం కీలక పరిణామం అని రాహుల్ గాంధీ అన్నారు. అక్టోబర్‌లో హర్యానా అసెంబ్లీ ఎన్నికల జరుగనున్న క్రమంలో కాంగ్రెస్ బుధవారం కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశమయ్యింది. ఈ సమావేవంలో వినేష్ ఫోగట్‌ను కాంగ్రెస్ తరపున హర్యానాలోని మూడు అసెంబ్లీ స్థానాల్లో దేనికైనా పోటీ చేయడానికి కాంగ్రెస్ ఆఫర్ చేరసింది. చర్కీదాద్రి, బద్ధా, జులనా నియోజ కవర్గాల నుంచి దేనికైనా పోటీ చేసేందుకు వినేష్ ఫోగట్ కు ఆఫర్ ఇచ్చారు. చర్కీ దాద్రీ వినేష్ ఫోగట్ సొంత జిల్లా, ఆమె సొంత గ్రామం బలాలీ బద్దాడా అసెంబ్లీ నియోజకవర్గంలో ఉంది. ఇక ఆమె అత్తమామల ఇల్లు జులనాలో ఉంది. దీంతో కాంగ్రెస్ ఈ మూడు నియోజకవర్గాలనుంచి వినేష్ ఫోగట్ కు పోటీ చేయాలని కోరారు. మరోవైపు బజరంగ్ పునియా కూడా కాంగ్రెస్ ఆఫర్ ఇచ్చింది. బహదూర్ ఘర్ లేదా భివానీ నుంచి రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని కాంగ్రెస్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ రెండు స్థానాలు జాట్ ల ప్రాబల్యం ప్రాంతాలు. అయితే బద్లీ , రజ్జర్ లోని సోనిపట్ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తానని బజరంగ్ పునియా చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ రెండు స్థానాల్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు బలంగా ఉన్నారు. బద్లీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కులదీప్ వత్స్,హర్యానా కాంగ్రెస్ ప్రముఖులలో ఒకరు. దీంతో ఆయన టికెట్ రద్దు చేయడం కాంగ్రెస్ కు ఇష్టం లేదు. సోనిపల్ లోని ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే సురేంద్ర పర్వాన్ ఓ కేసులో జైలులో ఉన్నారు. ఆ స్థానం నుంచి అతని కుటుంబ సభ్యులలో ఒకరికి టికెట్ ఇవ్వాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు బజరంగ్ పునియా ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదని తెలుస్తోంది.

# ధ్వంసమైన రైల్వే ట్రాక్‌ల పునరుద్ధరణ

**విజయవాడ-సికింద్రాబాద్ మధ్య రైళ్ల రాకపోకలు**

హైదరాబాద్ సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్) మహబూబాబాద్ జిల్లాలో ఆరు చోట్ల ధ్వంసమైన రైల్వే ట్రాక్‌ల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. దీంతో విజయవాడ-హైదరాబాద్ మధ్య రైలు సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. వరంగల్ వీరీదుగా హైదరాబాద్ వెళ్లే రైళ్లను అధికారులు పంపిస్తున్నారు. ట్రయల్ రన్‌లో భాగంగా విజయవాడ నుంచి గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను హైదరాబాద్‌కు పంపించారు. గుంటూరు, విజయవాడ,వరంగల్ వీరీదుగా గోల్కొండ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్‌కు చేరనుంది. ఇదిలావుంటే తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, ట్రాక్‌ల కింద మట్టి కొట్టుకుపోవడంతో దక్షిణ మధ్య రైల్వే చాలా రైళ్లను రద్దు చేసింది. దీంతో ఆయా ప్రాంతాలకెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వందలాది రైళ్లు రద్దు కావడంతో మూడురోజులుగా సికింద్రాబాద్ స్టేషన్‌లో జనం రద్దీ తగ్గిపోయింది. సికింద్రాబాద్ నుంచి వెళ్లే సింహపురి, మణుగూరు, శాతవాహన, చార్మినార్, విశాఖ, భాగ్యనగర్, కాకతీయ, బీదర్ వంటి రైళ్లు రద్దు కావడంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నారు. సికింద్రాబాద్ నుంచి వెళ్లే సంత్రగచ్ ఎక్స్‌ప్రెస్ రైలు మంగళవారం 6 గంటలు ఆలస్యంగా వెళ్లింది. రిజర్వేషన్ కోసం పడిగాపులు: సికింద్రాబాద్ నుంచి వివిధ రాష్ట్రాలకు వెళ్లేందుకు ప్రయాణికులు రిజర్వేషన్ టికెట్ల కోసం పడిగాపులు పడుతున్నారు. రేతిల్ బస్టాండ్ సరీపంలోని రిజర్వేషన్ కార్యాలయం వద్ద తెల్లవారుజాము నుంచే క్యూ కడుతున్నారు. అయితే కొన్ని రైళ్లలో రిజర్వేషన్ మినహా జనరల్ టికెట్లు మాత్రమే జారీ చేస్తున్నారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4(నిఘా న్యూస్) అగ్రరాజ్యం అమెరికాలో సంభవించిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు హైదరాబాద్ యువకులు సహా నలుగురు భారతీయులు మృతిచెందారు. శుక్రవారం చోటుచేసుకున్న ఈ దుర్ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. టెక్సాస్‌లోని అన్నా యూఎస్ రూట్ 75లో జరిగిన ఈ ప్రమాదంలో మృతులను హైదరాబాద్‌కు చెందిన ఆర్యన్ రఘునాథ్, ఫరూఖ్, లోకేశ్ పాలచర్ల, తమిళనాడుకు చెందిన దర్శిని వాసుదేవన్‌గా గుర్తించారు. కార్ పూలింగ్ ద్వారా ఈ నలుగురు బెన్‌టోన్‌విల్లె ప్రాంతానికి వెళ్లేందుకు ఒకే వాహనంలో ఎక్కారని అధికారులు తెలిపారు. ఐదు వాహనాలు ఒకదానినొకటి అతివేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించినట్లు వెల్లడించారు. బెంటన్‌విల్లేలో ఉంటోన్న ఆర్యన్ రఘునాథ్.. డల్లాస్‌లో బంధువును కలిసి ఇంటికి తిరిగి వెళ్తున్నారు. లోకేశ్ పాలచర్ల బెంటన్‌విల్లేలోని తన భార్యను కలిసేందుకు, దర్శిని వాసుదేవన్, ఫరూఖ్‌లు తాము చదువుతోన్న టెక్సాస్ యూనివర్సిటీకి వెళ్లేందుకు ఒకే కారు ఎక్కారు. వాహనాలు ఢీకొట్టిన తర్వాత వీరు ప్రయాణిస్తున్న కారుకు మంటలు అంటుకోవడంతో బయటకు రాలేకపోయినట్లు సమాచారం. మృతదేహాలు గుర్తు పట్టలేనంతగా కాలిపోవడంతో కార్ పూలింగ్ యాప్‌లో నమోదైన వివరాల ఆధారంగా ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. వీరి మృతిపై స్నేహితులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఉన్న మాక్స్ అగ్రి జెనెటిక్స్ లిమిటెడ్ సంస్థ యజమాని సుభాష్ చంద్ర రెడ్డి కుమారుడు ఆర్యన్ రఘునాథ్. వీరి స్వస్థలం కర్ణాటకలోని రాయచూర్ కాగా.. హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డారు. కోయంబత్తూరులోని అమృత విశ్వ విద్యాపీఠమ్‌లో ఇంజినీరింగ్ పూర్తిచేసిన ఆర్యన్.. ఈ ఏడాది మేలో ఎంఎస్ కోసం అమెరికాకు వెళ్లాడు. ఎంఎస్ తర్వాత స్వదేశానికి వచ్చేయమని తల్లిదండ్రులు చెబితే.. తాను అమెరికాలో రెండేళ్ల ఉద్యోగం చేస్తానని చెప్పాడు. కానీ, ఇంతలోనే తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయాడని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఇక, దర్శిని వాసుదేవన్ తల్లిదండ్రులు.. కారు ప్రమాదానికి జరగడానికి కొన్ని క్షణాల ముందే తమ కుమార్తెతో మాట్లాడారు.

# బుడమేరు కబ్జాలతోనే విజయవాడ మునిగింది



వరద బాధితులకు ఏపీ ఎన్జీవో జేఏసీ విరాళం. సీఎంఆర్ఎఫ్‌కు రూ. 120 కోట్ల విరాళం ప్రకటించిన ఎన్జీవో అసోసియేషన్

మొదటి పేజీ తరువాయి...

కలిసి బుడమేరు పెద్దదిగా మారింది. అటు కృష్ణానది, ఇటు బుడమేరు కలిసి విజయవాడను ముంచెత్తాయి. బుడమేరును గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఐదేళ్లపాటు ఏం చేశారని వైకాపా నేతల్ని ప్రశ్నిస్తున్నాం. వాగులను కబ్జా చేయడమే ఈ దుస్థితికి కారణం. ఆఖరికి పోలవరం కాలువలోనూ మట్టిని తవ్వేశారు. బుడమేరు నీరు కొల్లేరు, కృష్ణానదికి వెళ్లేలా చర్యలు తీసుకుంటాం. బుడమేరు ప్రవాహ దారిలో కాలువలు, వాగుల్లో కబ్జాలు తొలగిస్తాం. ఇలాంటి విపత్తులను అందరూ సమష్టిగా ఎదుర్కోవాలి. వరద బాధితులు అందరికీ న్యాయం చేస్తాం. రేపు ఉదయానికి వరద పూర్తిగా తగ్గిపోతుందని చంద్రబాబు తెలిపారు. అమరావతి మునిగిపోయిందని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఇలాంటి రాజకీయ నేరస్తులను, తప్పుడు ప్రచారం చేసేవారిని సంఘ బహిష్కరణ చేయాలన్నారు. వైకాపాలాంటి పార్టీకి రాష్ట్రంలో ఉండే అర్హత లేదు. సాయం చేయకపోగా నిందలేసి.. తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజల కోసం నేను యజ్ఞం చేస్తుంటే.. వైకాపా నేతలు రాక్షసుల్లా అడ్డం పడుతున్నారు. ప్రజలకు సేవ చేస్తూ.. రాక్షసులతో యుద్ధం చేయాల్సి వస్తోంది. ఇకన్నైనా బురద జల్లడం ఆపి ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. కేంద్రమంత్రి అమిత్ షాతో ఫోన్లో మాట్లాడాను. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని కోరా. విజయవాడ, అమరావతి ముంపు బారిన పడకుండా కార్యాచరణ రూపొందిస్తాం. వరద బాధితులను బోట్లలో తీసుకెళ్లడం కోసం డబ్బులు అడిగితే అరెస్టు చేసి కేసులు పెడతామని హెచ్చరించారు. ప్రైవేటు బోట్ల వాళ్లు కూడా డబ్బులు వసూలు చేయొద్దని చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుకుండా ఉండేలా ప్రణాళిక రూపొందించాం. కూరగాయల ధరలు ప్రభుత్వమే ఫిక్స్‌డ్ రేట్ పెడుతుంది. సాయంత్రం లేదా గురువారం నుంచి నిత్యవసర వస్తువుల పంపిణీ చేపడతాం. వివిధ ఉద్యోగ సంఘాలు ఒక్క రోజు జీతం విరాళం ఇవ్వడానికి ముందుకొచ్చాయని చంద్రబాబు తెలిపారు.

# తెలంగాణలో మళ్లీ వానలు

మొదటి పేజీ తరువాయి...



బొగ్గు వెలికి తీసే యంత్రాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నీటిని మోటార్ల సాయంతో సింగరేణి అధికారులు వెలికితీస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులపాడు చెరువు మత్తడి వల్ల సత్యనారాయణ పురం- ఇల్లందు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఇల్లందులో బుగ్గవాగు ఉద్ధృతంగా ప్రవహిస్తూ స్టేషన్ బస్తీలోని ఇళ్లను చుట్టుముట్టింది. ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న పోలీసులు తాళ్ల సాయంతో బాధితులను పునరావాస కేంద్రాలు, సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. కిన్నెరసాని ప్రభావంతో గుండాల-కొడవటంచ మధ్య గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కారేపల్లి మండలం పేరేపల్లి వద్ద బుగ్గవాగు ప్రవాహం ధాటికి డబుల్ బెడ్ రూం ఇళ్లలోకి వరద ప్రవేశించింది. పోలీసులు అవగాహన కల్పించి వాహనాలు ఏర్పాటు చేసి వారి సామాన్లనతో సహా పునరావాస కేంద్రాలకు తరలించారు. అధిక వర్షాలతో అతలాకుతలమైన సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రాన్ని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ మను చౌదరి, సీపీ అనురాధ పరిశీలించారు. వరద కష్టాలతో లోతట్టుప్రాంతాల ప్రజలు పడుతున్న కష్టాల్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ప్రభుత్వపరంగా ఆదుకుని అండగా నిలుస్తామని అభయమిచ్చారు. వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై యంత్రాంగం దృష్టిసారించాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా అమ్మాపురంలో రోడ్లు ధ్వంసమై తొర్రూరు- నర్సంపేట మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. రహదారులకు మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు.ఎడతెరపి లేని వర్షాలకు ములుగు జిల్లా భూపాల్ నగర్ లో గోడ కూలి ఆగమ్మ అనే వృద్ధురాలు మృతి చెందింది. యాదాద్రి భువనగిరి జిల్లా మానాయికుంటలో వరద కాలువలో ప్రమాదవశాత్తు పడి 80 ఏళ్ల వృద్ధురాలు ఐలమ్మ ప్రాణాలు కోల్పోయింది.

నిజామాబాద్ జిల్లా రెంజల్, బోధన్ మండలాల్లో వరదలకు దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఎస్సారెస్పీ నుంచి ఎక్కువ ఔట్‌ఫ్లో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. వెయ్యి ఎకరాల్లో దెబ్బతిన్న వివిధ పంటలకు త్వరలోనే పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. వాగు ప్రవాహంతో జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు అమరవాయి గ్రామాల మధ్య రవాణాకు ఆటంకం ఏర్పడింది. అయిజ నుంచి మేడికొండ మధ్యలో వంతెన నిర్మాణం వద్ద తాత్కాలిక రోడ్డు వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది.మరోవైపు సంగారెడ్డిలో లోతట్టుప్రాంతాల్లోకి మోకాళ్లలోతు నీళ్లు చేరగా ముంపు బాధితులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోయారు. పట్టణంలోని భగత్ సింగ్ నగర్, బాబానగర్, రిక్షాకాలనీల్లోకి భారీగా వరద చేరింది. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక దిగువకు నీళ్లు వెళ్లడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రతిసారి వర్షాలు కురిసిన సమయంలో ఇదే సమస్య వస్తోందని, తమకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరుతున్నారు.

# ఇక నాణ్యమైన నందిని నెయ్యితో లడ్డూల తయారీ

మొదటి పేజీ తరువాయి...

బెంగుళూరుకు చెందిన కర్ణాటక కోపరేటివ్ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ నుండి కొనుగోలు చేసిన నెయ్యి లారీ తిరుపతి నుండి తిరుమలకు బయలుదేరింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఈవో శ్రీ జె.శ్యామలరావు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో విరీడియాతో మాట్లాడుతూ, లడ్డూ నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టామని, నాణ్యమైన నెయ్యి ద్వారా లడ్డూ నాణ్యత పెరుగుతుందని నిపుణులు తెలిపారన్నారు. గతంలో నెయ్యి సరఫరా దారులు నాణ్యత, రుచి, వాసన లేని ఆవు నెయ్యి సరఫరా చేశారన్నారు. టీటీడీలో నెయ్యి నాణ్యత పరిశీలించేందుకు సరైన ల్యాబరెటరీ లేదని, ప్రయివేటు ల్యాబరెటరీ సౌకర్యం ఉన్నా పరిశీలించలేదన్నారు. టీటీడీలో నూతనంగా అత్యాధునిక ల్యాబరెటరీ ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు. ఇందులోని సిబందికి మైసూర్ లో శిక్షణ ఇస్తున్నామన్నారు. నాణ్యమైన నెయ్యి కొనుగోలుకు సంబంధించి నలుగురు ప్రముఖ డైరీ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో ఎన్‌డిఆర్ఏ విశ్రాంత ఆచార్యులు డా.సురేంద్రనాథ్, హైదరాబాద్ కు చెందిన డా.విజయ భాస్కర్ రెడ్డి, ప్రొ.స్వర్ణ లత, బెంగుళూరుకు చెందిన డా.మహదేవన్ ఉన్నారన్నారు. ఈ కమిటీ నాణ్యమైన నెయ్యి కోసం టెండర్‌లో ఎలాంటి అంశాలు చేర్చాలని దిశ నిర్ధేశర చేసిందన్నారు. కమిటీ సూచనలతో గతంలో నెయ్యి సరఫరా చేస్తున్న ఐదుగురు సరఫరాదారులలో ఒకరు అందించిన నెయ్యి నాణ్యత ప్రమాణాలు సరిపోలడం లేదని, కల్తీ నెయ్యిని సరఫరా చేస్తున్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయినట్లు చెప్పారు. ఈ కారణంగా నెయ్యి నాణ్యత మరియు రుచిని మెరుగుపరచడానికి టెండర్ షరతులను సవరించినట్లు తెలిపారు. కొత్త టెండర్ షరతు ప్రకారం, డెయిరీలు నెయ్యిలో ఉడకబెట్టడానికి ముందు కొన్ని గంటలపాటు ఎంపిక చేసిన స్టార్టర్ కల్చర్‌తో వెన్నని పక్వానికి తీసుకురావాలన్నారు. ఇంకా డెయిరీలు కావాల్సిన రుచిని పొందడానికి వెన్నను 120 డిగ్రీలు సెంటిగ్రేడ్ లో 2 %-%5 నిమిషాలు వేడి చేయాలని చెప్పారు. కర్నాటక కోపరేటివ్ మిల్క్ ప్రాడెక్ట్ నందిని నెయ్యిని ఆమోదించి, నేరుగా కంపెనీ నుండి నెయ్యిని కొనుగోలు చేస్తున్నట్లు ఈవో వివరించారు.అదేవిధంగా, విజయవాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. భక్తుల విజ్ఞప్తి మేరకు టీటీడీ స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాలలో కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాలను విక్రయిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా టీటీడీ స్థానికాలయాల్కెన తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం, శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయం, అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ లోని హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్, అమరావతి, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాలలో, బెంగుళూరు, వేలూరులలోని సమాచార కేంద్రాలలో సెప్టెంబర్ 2వ తేదీ 50 వేలు, సెప్టెంబర్ 3వ తేదీ 13 వేలు సెప్టెంబర్ 4వ తేదీ 9,500 లడ్డూలు విక్రయించినట్లు ఈవో తెలిపారు. కావున భక్తులు టీటీడీ స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాలలో కూడా శ్రీవారి లడ్డూ ప్రసాదాలు పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓ శ్రీమతి గౌతమి, సివిఎస్వో శ్రీ శ్రీధర్, డిప్యూటీ ఈవో శ్రీమతి పద్మావతి, నందిని డైరీ ల్కెజనింగ్ ఆఫీసర్ శ్రీ మల్లికార్జున్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లోకేశ్‌కు బుడమేరు రక్షణ బాధ్యతల పర్యవేక్షణ

విజయవాడ సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్) వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అంబులెన్స్‌లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయకచర్యలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరఫునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందజేయాలి. 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు, కిలో చక్కెర ఇవ్వాలి. మొబైల్ రైతుబజార్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు కూరగాయలు అందజేయాలి. ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారాన్ని ప్రభుత్వం తరపున అందించాలి. జ్వరాల నుంచి జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలి. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలని చంద్రబాబు తెలిపారు. మరోవైపు అకాల వర్షాలు వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగింది. దీంతో బుడమేరుకు గండ్లు పడిన ప్రదేశంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలకు అధికారులు ఉపక్రమించారు. కొండపల్లి శాంతినగర్ వద్ద బుడమేరుకి మూడు చోట్ల గండ్లు పడ్డాయి. 200 వీరీటర్ల మేర గండ్లు పడడంతో కవులూరు, ఈలప్రోలు రాయనపాడు, సింగినగర్ వీరీద బుడమేరు విరుచుకుపడిరది. వరద ఉధృతి తగ్గడంతోఇరిగేషన్ అధికారులు గండ్లను పూడుస్తున్నారు. గండ్లు పడడానికి ప్రధాన కారణం గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమ మట్టి తవ్వకాలేనని రైతులు అంటున్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు బుడమేరుకు పడిన గండ్లు పూడ్చివేత కార్యక్రమాలను పర్యవేక్షించాల్సిందిగా మంత్రి లోకేష్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. బుడమేరు కుడి, ఎడమ ప్రాంతాల్లో పడిన గండ్లు గురించి నారా లోకేష్.. అధికారులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వీల్కెనంత త్వరగా గండ్లు పూడ్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సవిరీక్ష నిర్వహించారు. గండ్లు పూడ్చివేత పనులను పర్యవేక్షించడానికి బుడమేరు వద్దకు లోకేష్ బయలుదేరి వెళ్లారు. మంత్రి లోకేష్ పర్యవేక్షణలో విజయవాడలో సహాయ చర్యలు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. వరద బాధితులకు ఉదయమే ఇళ్లకు వెళ్లి 1200 మంది టీడీపీ కార్యకర్తలు టిఫిన్, పాలు అందజేశారు. వరద ప్రభావానికి గురైన 36 వార్డుల్లో మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ముమ్మరంగా సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయి. అకాల వర్షాల వల్ల మళ్ళీ బుడమేరుకు వరద ప్రవాహం పెరిగిందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రాత్రి, బుధవారం తెల్లవారుజామున మైలవరం, ఎగువ ప్రాంతమైన ఖమ్మం ఏరియాలో వర్షాలు పడటం వల్ల బుడమేరుకు 10 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వస్తోంది. కొండపల్లి శాంతినగర్ ఎర్రబడ్జి వద్ద ఉన్న చెరువు కట్ట కూడా తెగిందన్నారు. దయచేసి చెరువుల గండ్లను తక్షణమే పూడ్చాలని విజ్ఞప్తి చేశారు. అలానే బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తను గొల్లపూడి మార్కెట్ యార్డులో ఉన్నానని, జక్కంపూడి కాలనీలోని వరద బాధితులకు ఆహారాన్ని పంపించే పనిలో నిమగ్నమై ఉన్నానన్నారు. అత్యవసరమైతే తనకు ఫోన్ చేయాలని వసంత కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# మోదీ బ్రూనై, సింగపూర్ పర్యటన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4(నిఘా న్యూస్) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన కొనసాగుతోంది. బ్రూనై పర్యటనను ముగించుకొని సింగపూర్ వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో సింగపూర్ ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ అయ్యారు. ఈ సందర్భంగా మోదీకి ఘన స్వాగతం లభించింది. ప్రవాస భారతీయులు మోదీకి గ్రాండ్ వెల్‌కమ్ పలికారు. మోదీకి ఓ మహిళ రాఖీ కూడా కట్టింది. ఈ సందర్భంగా అక్కడ బస చేస్తున్న హోటల్ వద్ద మోదీ ఢోలు వాయించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మోదీ బ్రూనై, సింగపూర్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. రెండు రోజుల ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా మంగళవారం బ్రూనై వెళ్లారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధానికి 40 ఏళ్లయిన సందర్భంగా మోదీ ఈ పర్యటన చేపట్టిన వదిషయం తెలిసిందే. ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం భారత ప్రధాని బ్రూనై వెళ్లడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా బ్రూనై రాజు హాజీ హసనల్ బోల్కియాను మోదీ భేటీ అయ్యారు. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు జరిగినట్లు భారత విదేశాంగ శాఖ అధికారులు వెల్లడించారు. రెండు దేశాల మధ్య త్వరలోనే నేరుగా విమాన సర్వీసులను ప్రారంభించేందుకు అంగీకారం కుదిరినట్లు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి చెన్నై నుంచి బ్రూనై రాజధానికి విమాన సర్వీసులు ప్రారంభించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు పేర్కొన్నారు.

# హైడ్రా పేరుతో వసూళ్లకు పాల్పడితే జైలుకే

మొదటి పేజీ తరువాయి...

జూబ్లీహిల్స్‌కు చెందిన బిల్డర్లు వాడల రాజేంద్రనాథ్, మంజునాథ్‌రెడ్డి అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారు. అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ, అపార్ట్‌మెంట్ పెద్దచెరువు నాలా బఫర్‌జోన్ పరిధిలోకి వస్తుందని, అదే కాలనీలో అద్దెకు ఉండే ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బండ్ల విప్లవ్‌సిన్హా కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ప్లాట్లు చూసేందుకు వచ్చే కస్టమర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నాడు. సామాజిక కార్యకర్తగా చెప్పుకునే ఆయన పలు ప్రభుత్వ శాఖలకు పదేపదే ఫిర్యాదులు చేస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాను అడ్డం పెట్టుకుని పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేయడం ప్రారంభించాడు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ పలుమార్లు అవిరీన్‌పూర్‌లో పర్యటించిన సందర్భంలో ఠంచన్‌గా ప్రత్యక్షమై ఆయనతో ఫొటోలు తీయించుకున్నాడు. గత నెలలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చిన మరుసటి రోజు బిల్డర్లు రాజేంద్రనాథ్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి లను అశోక్‌నగర్ పిస్తాహౌజ్ వద్దకు పిలిపించి, తనకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ చాలా దగ్గర అని ఫొటోలు చూపించి బెదిరించాడు. అపార్ట్‌మెంట్ కూల్చకుండా ఉండాలంటే తనకు రూ.20 లక్షలు ముట్టచెప్పాలని లేదంటే, పత్రికల్లో వార్తలు రాయించి కూల్చివేయిస్తానన్నాడు. మరోమారు గచ్చిబౌలి ఆఫ్రికన్ కాఫీ హౌజ్ వద్దకు పిలిపించి తక్షణం ఎంతోకొంత డబ్బు ఇవ్వాలని, లేదంటే కూల్చడం ఖాయమని తీవ్రంగా బెదిరించాడు. హైడ్రా కమిషనర్‌తో పాటు గతంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దామోదర రాజనర్సింహాతో దిగిన ఫొటోలను చూపించి బ్లాక్‌మెయిల్ చేయడంతో బిల్డర్లు కంగుతిన్నారు. ఇతడి వేధింపులు భరించలేక బాధితులు అవిరీన్‌పూర్ పోలీసస్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అవిరీన్‌పూర్ ఎస్ఐ టి.విజయరావు తెలిపారు.

# జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కృషి

న్యూఢిల్లీ సెప్టెంబర్ 4(నిఘా న్యూస్) జమ్ముకశ్మీర్‌లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కృషిచేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. జమ్ములోని రాంబన్ జిల్లా బనిహాల్‌లో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. జమ్ముకశ్మీర్ రాష్ట్ర హోదాను బీజేపీ లాగేసుకుందని విమర్శించారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న రాహుల్, ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచుతామని తెలిపారు. ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరిస్తామన్న ఆయన పాలనలో మిత్రపక్షాలను కలుపుకుని ముందుకుసాగుతామని పేర్కొన్నారు. "అధికారంలోకి వచ్చాక జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించేందుకు మొదటి అడుగు వేస్తాం. ఎన్నికలకు ముందే మీకు రాష్ట్ర హోదా రావాలని మేం కోరుకున్నాం. రాష్ట్ర హోదా వచ్చిన తర్వాత ఎన్నికలు జరగాలని భావించాం. కానీ బీజేపీ అలా అనుకోవడం లేదు. మొదట ఎన్నికలు, తర్వాత రాష్ట్ర హోదా అంశం ఆలోచిద్దాం అని బీజేపీ అనుకుంటోంది. ఏదీ ఏమైనా సరే జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను మేం సాధిస్తాం. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాల్సిందేనని ఇండియా కూటమి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతుంది." అని రాహుల్ గాంధీ అన్నారు.

**'మేము ఇద్దరు - మా ఇద్దరు'**

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల అనంతరం ప్రధాని నరేంద్ర మోదీలో విశ్వాసం సన్నగిల్లిందని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో పాటుగా వారి కార్పొరేట్ మిత్రులు నడుపుతున్నారని ఆరోపించారు. మోదీ కార్పొరేట్ మిత్రులైన అదానీ, అంబానీల పేర్లను లోక్‌సభలో వాడకూడదని అన్నారని గుర్తుచేశారు. అందుకని వారిని A1-A2 పేర్లతో సంబోధించినట్లు తెలిపారు. ఈ ప్రభుత్వం 'మేము ఇద్దరు, మా ఇద్దరు' అనుకుంటుందని ఎద్దేవా చేశారు. మోదీ, షా, అంబానీ, అదానీ ఈ నాలుగు శక్తులే ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని ఆరోపించారు. బిలియనీర్లకు లబ్ధి చేకూర్చడం కోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని రద్దు చేశారని మండిపడ్డారు. అనంతరం జమ్ముకశ్మీర్ రాష్ట్ర హోదాతో దోచుకున్నారని రాహుల్ విమర్శించారు.

## మన కళాశాలను బాగు చేసుకుందాం

### షాద్ నగర్ కాంగ్రెస్ నేతల పిలుపు




**షాద్‌నగర్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజ్ గౌడ్, పార్లమెంటరీ యువ నాయకుడు పురుషోత్తం రెడ్డి, యువ నాయకుడు లింగారెడ్డి గూడ అశోక్, రాయికల్ శ్రీను, నరేష్ పిలుపు ఇచ్చారు. గురుపూజోత్సవ కార్యక్రమం అనంతరం స్థానిక ప్రభుత్వ కళాశాలలో సకల హంగులతో కూడిన నూతన కళాశాల భవనం ఏర్పాటు కోసం విరాళాల సేకరణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆద్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో మేధావులు, మీడియా ప్రతినిధులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, సమాజ సేవకులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు. ఒక మంచి కార్యక్రమం కోసం చేయి చేయి కలుపుతూ ముందుకు పోదామని, మన కళాశాలను మనమే బాగు చేసుకుందామని వారు పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ ఉద్యోగుల విరాళం అభినందనీయం

### కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్



**షాద్ నగర్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణలో భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడానికి ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు వేతనం అందజేయడం అభినంద నీయమని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ప్రజలకు అండగా మేమున్నాము అని ముందుకు వచ్చి 130 కోట్ల రూపాయలు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. వారికి కార్మిక సంక్షేమ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వేత్తలు ముందుకు వచ్చి ప్రజలను ఆదుకోవాలని కోరారు.

## గర్భిణీలు వైద్య సలహాలు పాటించాలి



**రాజోలి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** గర్భిణీ స్త్రీలు, శిశువులు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలిపారు. బుధవారం ఆయన రాజోలి మండల కేంద్రంలోని సబ్ సెంటర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాలు గురించి వారికి అవగాహన కల్పించారు. ప్రతి ఆశా కార్యకర్త గర్భిణీ స్త్రీలను శిశువులను టీకా కేంద్రానికి తరలించి టీకాలు ఇప్పించాలని ఆయన అన్నారు. వ్యాధి నిరోధక టీకాలు తీసుకున్న తరువాత తిరిగి రెండవ డోస్ ఎప్పుడు, ఎక్కడ వేయించుకోవాలో వారికి వివరంగా చెప్పాలని ఆయన అన్నారు. గర్భిణి స్త్రీలు టికాలతో పాటుగా ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వాడాలని దానితో పాటు పౌష్టిక ఆహారం తీసుకోవాలి అని ఆయన మాట్లాడుతూ తెలిపారు. బరువు పనులు చేయరాదని, ఆకు కూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు. రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి అని ఆయన అన్నారు. గర్భిణీ స్త్రీలు కాన్పు ఇంటి దగ్గర కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కావాలని ఆయన చెప్పారు. అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా క్షేమంగా ఉంటారని ఆయన అన్నారు.

## సీఫెల్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

### ఆనంద్ బాగ్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ బుధవారం అధికారులతో కలిసి డివిజన్ లో పర్యటించారు. వర్షానికి ఇబ్బందుకు తలెత్తిన ప్రాంతాల్లో తిరిగి సమస్యలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఫెల్ కాలనీ వాసులు రోడ్డు సమస్య పరిష్కరించాలని కార్పొరేటర్ ను కోరడం జరిగింది. కాలనీ రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని స్థానికులకు ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఢీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్ జలమండలి మేనేజర్ నవీన్ కుమార్, వర్కింగ్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, బాబు, కిషోర్, కాలనీ వాసులు సోమయ్య సుదర్శన్, రూప్ చందర్, సి యు రావు సూర్యప్రకాష్, సిక్క ప్రభాకర్ గౌడ్ హరిప్రసాద్ శ్రీమన్నారాయణ, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ భవన స్థలం కబ్జాకు యత్నం

### జిల్లా కలెక్టర్ కు ఉప్పల్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ ప్రభుదాస్ విజ్ఞప్తి



**మౌలాలి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్ మరియు కైలాసగిరి బస్తీలలో ఉన్న కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన భూములను స్వాధీనం చేసుకొని కాపాడవలసిందిగా కోరుతూ మేడ్చల్ జిల్లా కలెక్టర్ కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఓల్డ్ మీర్పేట్ కాలనీకి సంబంధించిన కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన స్థలం 450 గజాలు కబ్జా చేయుటకు ప్రయత్నం జరుగుతుందని, ఆ స్థలాన్ని కాపాడి ప్రహరీ గోడ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నిధులు మంజూరై ఉన్నందున ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు వివరించారు. కైలాసగిరి బస్తీలోని కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని వారు విజ్ఞప్తి చేశారు. ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. కమ్యూనిటీ హాల్ సంబంధించి గతంలోనే 80 లక్షల రూపాయలు నిధులు మంజూరై ఉన్నాయని తెలిపారు. ఈ రెండు స్థలాలను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నిర్మాణాలు పూర్తి చేసినట్లయితే స్థానిక బస్తీలలోని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు.

# కూరగాయ తోటలను పరిశీలించిన అధికారులు



**చంద్రగిరి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** చంద్రగిరి మండలం దోర్నకంబాల పంచాయితీ లోని కూరగాయ తోటలను మండల ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ మాట్లాడుతూ వర్షాల కారణంగా కూరగాయల తోటలలో ఆకు మచ్చ తెగులు, బూజు తెగులు,కాయ కుళ్ళు తెగుళ్ళ ఉధృతి అధికంగా ఉంటుంది. రైతులు ముందు జాగ్రత్త చర్యగా సాఫ్ (మాంకోజెబ్‌ంకార్బెండజిం) 2.5గ్రా.లేదా రిడోమిల్ గోల్డ్ 1.5గ్రాంఅసిఫేట్1 గ్రాంఫార్ములా4-2 గ్రాంగమ్0.5మి.లీ ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలని పేర్కొన్నారు.వేరు కుళ్ళు తెగులు ఆశించిన తోటలలో కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా లేదా కార్బెండజిం1 గ్రా.ఒక లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని మొక్కల మొదళ్లలో ఐదు రోజుల వ్యవధిలో మూడు సార్లు పోయాలని సూచించారు. రైతులు కూరగాయలు మరియు పూల తోటలను తప్పనిసరిగా డ్రిప్ పద్ధతిలో సాగు చేయాలని తెలిపారు. ఈ పద్ధతిలో సాగు చేయడం వలన సాధారణ దిగుబడి కంటే 35 నుండి 40 శాతం అధిక దిగుబడిని సాధించవచ్చని తెలిపారు. రైతులు ఈ డ్రిప్ ఇరిగేషన్ దరఖాస్తు కోసం తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. ఉద్యాన శాఖ కూరగాయల సాగుకు ప్రోత్సాహకంగా 2.5 ఎకరాకు 20 వేలు,పూల సాగుకు 16 వేలు రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. కనుక రైతులు కూరగాయలు, పూల సాగు పైన ఆశక్తి చూపాలని, లేత మామిడి ఇతర తోటలలో అంతర పంటలుగా సాగు చేసి మంచి దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్ తులసి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కూలిన వంతెనకు మరమ్మతులు చేయండి

**తూప్రాన్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** గత ఐదు రోజుల నుండి ఎడతెరిపి కురుస్తున్న భారీ వర్షాలకు గాను మెదక్ జిల్లా తూప్రాన్ సమీపంలోని గౌడిగూడెం హల్దీవాగు వంతెన కూలిపోవడం జరిగింది. ప్రమాదం పొంచి ఉన్నదని అధికారులు ఇటువైపుగా వెళ్లకుండా అడ్డుగా మట్టి పోశారు. మంచిదే కానీ దీనివలన వ్యవసాయ దారులకు నిత్యం ప్రయాణం చేసే స్థానికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వాపోయిన గుండ్రెడ్డిపల్లి ప్రజలు. గౌడిగూడెం ప్రజలు తూప్రాన్ పట్టణానికి అవసరాల నిమిత్తం రావడానికి చాలా కష్టంగా ఉంటుందని ఉదయంలో చదువుతున్న చిన్న పిల్లలను స్కూల్ వరకు చేర్పించే సమయాన్ని అందుకోలేక పోతామని వ్యవసాయ పొలాలకు కావలసిన మందు, మాకులు తీసుకు రావడానికి అతి సమీపంగా ఉన్న ఈదారి మూసి వేయడంతో వ్యవసాయ దారులు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి



ఈ వంతెన మరమ్మత్తులను చేపట్టాలని గౌడిగూడెం, గుండ్రెడ్డిపల్లి రైతులు ఆవేదన వ్యక్తపరిచారు.

# ముగిసిన శివ చతుస్సప్తాహ భజనలు





**శ్రీశైలం, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** లోక కళ్యాణం కోసం దేవస్థానం శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన శివచతుస్సప్తాహ భజనలు భాద్రపద శుక్ల పాడ్యమి బుధవారంతో ముగిసాయి. శ్రావణశుద్ధ పాడ్యమి రోజున ఈ అఖండ భజనలు ప్రారంభించబడ్డాయి. ఈ భజన కార్యక్రమంలో శ్రావణ మాసంలో కూడా నిరంతరంగా రేయింబవళ్ళు అఖండ శివపంచాక్షరి నామభజనను చేయడం జరిగింది. ఆలయ ప్రాంగణములోని వీర శిరోమండపంలో ఈ విశేష కార్యక్రమం నిర్వహించారు. కాగా కర్నూలు నగరానికి చెందిన అయిదు భజన బృందాలకు, కర్ణాటకకు చెందిన మూడు భజన బృందాలకు ఈ శ్రావణమాస శివభజనలు చేయడానికి అవకాశం కల్పించబడింది. కాగా పవిత్ర శ్రావణ మాసంలో శివనామస్మరణ అత్యంత విశిష్టమైనదిగా చెప్పబడుతోంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని లోక కల్యాణం కోసం ప్రతీ సంవత్సరం శ్రావణ మాసములో దేవస్థానం అఖండ శివచతుస్సప్తాహ భజనలు నిర్వహిస్తోంది.

# వరద బాధితులకు సిఐటియు విరాళాల సేకరణ




**శ్రీకాకుళం, సెప్టెంబరు 4 (నిఘా న్యూస్):** విజయవాడ వరద బాధితులను ఆదుకోవడంలో శ్రీకాకుళం జిల్లా ప్రజలు స్పందించిన తీరు అభినందనీయమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, ఉపాధ్యక్షులు కే.నాగమణి అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడలో వరద బాధితులకు సహాయ నిధి వసూలు చేసి పంపించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్,కోర్టు వద్ద సహాయనిధి వసూలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ, గుంటూరు, యన్.టి.ఆర్.జిల్లాల్లో వర్షాలు, భారీవరదలతో ప్రజలు మరణించడం, భారీ ఆస్తి నష్టం తో పాటు నిరాశ్రయులైన నేపథ్యంలో గత నాలుగు రోజులుగా త్రాగునీరు, ఆహారం లేక అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రకృతి వైపరీత్యం కారణంగా రాష్ట్రంలో గుంటూరు, యన్.టి.ఆర్.జిల్లాలోని వరదల్లో చిక్కుకున్న ప్రజానీకానికి భారీవర్షాలు,వరదలు వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకోవాలని కోరుతూ వరదబాదితుల సహాయార్ధం సిఐటియు ఆద్వర్యంలో రూ.13,245 లు వసూలు జరిగిందని, ఈ మొత్తాన్ని శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆద్వర్యంలో సిఐటియు రాష్ట్ర కమిటీకి పంపడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే. సూరయ్య, కే.నాగమణి, శ్రీకాకుళం పట్టణ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.పార్వతీశం, పి.శాంతారావు, ఐలూ నాయకులు డి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు నూతన ట్రైనీ అధికారి కె.ఏ.వి.ఎస్.ప్రసాద్ రెడ్డి రావడం జరిగింది. బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ కు పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ట్రైని అధికారికి శుభాకాంక్షలు తెలిపారు.

*-నారాయణపేట, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):*

## రహదారి మరమ్మతులను వెంటనే చేపట్టండి

### జీహెచ్ఎంసీ కమిషనర్ ను కోరిన కార్పొరేటర్ రజిత రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** కురుస్తున్న భారీ వర్షాలతో రోడ్లు బాగా దెబ్బతిన్నాయని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితా రెడ్డి పేర్కొన్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను తక్షణమే మరమ్మతులను చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కోరారు. కార్పొరేటర్ బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వర్షాలతో దెబ్బ తిన్న రోడ్ల వివరాలను వివరించారు. ఉప్పల్ లో వరంగల్ జాతీయ రహదారిపై చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనుల కారణంగా కురుస్తున్న వర్షాలతో బాగా గుంతలు పడ్డాయన్నారు. జాతీయ రహదారితో పాటు కాలనీలలో దెబ్బ తిన్న రోడ్లను సైతం తక్షణమే మరామ్మతులను చేపట్టాలే చూడాలని కమిషనర్ ను కోరారు.

## నారాయణపేట రూరల్ ఎస్సైగా రాముడు



**నారాయణపేట, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్కు నూతన ఎస్.ఐ.రావడం జరిగింది. ఇంతకుముందు ఉన్న ఎస్సై కృష్ణ దేవ్ లాంగ్ లీవ్ లో వెళ్లడం జరిగింది. నూతన ఎస్సై రాముడు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ని ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై రాముడు మాట్లాడుతూ పేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అత్యవసర సమయంలో ప్రజలు తమను సంప్రదించాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం పెంచాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజల్లో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ధన్వాడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందించే సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరై రోగులకు వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు, రిజిస్టర్, మందుల నిల్వ తదితర వాటిని పరిశీలించారు. ఆస్పత్రిలో అపరిశుభ్రత, వాచ్ మెన్ రోగులకు చికిత్స చేస్తుండటం చూసిన కలెక్టర్ వైద్య సిబ్బందిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ధన్వాడ మండలం పాతపల్లి వాగును కలెక్టర్ పరిశీలించారు. ఇటీవలే కురిసిన జోరు వానలో పాఠశాల విద్యార్థులు ప్రమాదకరంగా వాగు దాటిన ఘటనపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అలాంటి సంఘటన మరోసారి పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### విద్యుత్ సమస్యలు పరిష్కరించిన వైస్ చైర్మన్



**తూప్రాన్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ 13వ వార్డులోని పాత మున్సిపల్ ఆఫీస్ సూర్య నగర్ కాలనీలో ఇబ్బందులు ఉన్నాయని గమనించిన వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ స్పందిస్తూ వాటర్ ట్యాంక్ రోడ్ లో 9 విద్యుత్తు మీటర్స్, స్తంభాలు వేయడం జరిగింది. రోడ్డుకు అంతరాయంగా ఉన్న స్తంభాలను జరిపి అనుకూలమైన స్థలంలో బిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జే కే నగర్ ఇండ్ల సమస్యలను పరిష్కరించాలి



**ఉప్పల్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** కాప్రా సర్కిల్ జమ్మిగడ్డ పరిధిలోని జేకే కాలనీలోని ఇళ్ల సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పరమేశ్వర్‌రెడ్డిని కోరారు. జేకే కాలనీ వాసులు బుధవారం ఉప్పల్‌లోని పరమేశ్వర్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందచేశారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్‌రెడ్డి, రమేష్ వంశరాజ్, వెంకటేష్, నర్సింహులు భిక్షపతి, జంపన్న కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి



**పెబ్బేరు, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు బుదవారం పెబ్బేరు మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఇంటింటికి వెళ్లి స్వయంగా అందజేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజల పాలిట వెన్నంటే ఉంటుందని ఇంటింటికి వచ్చి చెక్కుల పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ నాయకులకు దక్కిందని లబ్ధిదారులు అన్నారు. ఈ సందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 4వ వార్డు ఇంచార్జ్ శివకుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి,వనపర్తి జిల్లా మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దూపం సర్వేశ్వర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణయ్య గౌడ్,రాజు గౌడ్,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు రోడ్డుకు పడ్డ బుంగకు మరమ్మత్తులు



**మేడ్చల్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** మేడ్చల్ పెద్ద చెరువు రోడ్డుకు పడ్డ బుంగ కు మరమత్తులు చేపట్టారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో మేడ్చల్ పెద్ద చెరువు నిండి పొంగి పొర్లుతుంది. దీంతో పెద్ద చెరువు సంబంధించిన రోడ్డు కుంగి బుంగ పడింది. ఈ బుంగను ఇలానే వదిలేస్తే ప్రమాదకరంగా మారే అవకాశం ఉన్న దృష్ట్యా మున్సిపల్ అధికారులు మరమతులకు శ్రీకారం చుట్టారు. అంతకుముందు ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్,మున్సిపల్ కమిషనర్, నాగిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికరెడ్డి ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, కొడే మహేష్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జెసిబి సహాయంతో మరమ్మతులకు శ్రీకారం చుట్టారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



**అనకాపల్లి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** అనకాపల్లి జిల్లా ఎస్. రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం ఎస్ వి కే. బాలాజీ ఆదేశాల మేరకు ఆషాడే బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎస్ ఎస్ వి. శక్తి ప్రియ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డయేరియా బారిన పడకుండా ఉండాలంటే క్లోరినేషన్ చేసిన మరగకాచి చల్లార్చి న నీటిని వడపోసి త్రాగాలన్నారు.

## మృతుడి కుటుంబానికి ముదిరాజుల చేయూత



**ముస్తాబాద్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన దేవునిపల్లి నారాయణ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఆ కుటుంబానికి ముస్తాబాద్ మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్ల రాంగోపాల్, జిల్లా ముదిరాజ్ సంఘ యూత్ అధ్యక్షుడు ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజ్జల రాజు, మండల ఉపాధ్యక్షులు గొడుగు శంకర్, గీస శంకర్, రంజాన్ రమేష్ ,సంఘ సభ్యులు, పెండం చంద్రం మందుల రాజు, చిట్టవేణి ప్రవీణ్ ,గొడుగు శేఖర్, పిల్లి ధర్మపురి, చిట్టవేణి ఎల్లయ్య, చిట్టవేణి దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు నిత్యావసరాలు అందజేసిన ఎమ్మెల్యే



**వేలేరుపాడు, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** మండలంలోని ఇటీవల ఎడతెరిపిలేని వర్షాలు కురిసిన ప్రభావిత ప్రాంతాలను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు రెండో రోజు స్థానిక అధికారులతో కలిసి కట్టూరు, కోయిదా పంచాయతీలలో పేరంటాలపల్లి, టేకుపల్లి తటుకూరు గోమ్ము గ్రామాల్లో లాంచి ప్రయాణం ద్వారా నేరుగా ముంపు గ్రామాలను సందర్శించారు. గోదావరి వరదల వలన రహదారి లేక పోవడంతో లాంచీ ద్వార బియ్యం, కందిపప్పు, పంచదార, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, మంచినూనె నిత్యావసర సరుకులను ప్రజలకు సరఫరా చెయ్యడం జరిగింది.గ్రామాలలో ఉన్న ప్రజలతో మమేకమై కూటమి ప్రభుత్వం అందిస్తున్న వరద సహాయం అందుతుంద లేదా అని అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వంలోనే అన్ని సక్రమంగా అందుతున్నాయని ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మీడియాతో మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం నడుస్తుందని, ప్రజలెవ్వరు భయభ్రాంతులకు గురవ్వొద్దని, అండగా మేము ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. టేకుపల్లి గ్రామస్తులు గ్రామంలో శానిటేషన్ చేయించాలని మెడికల్ క్యాంపు పెట్టాలని ఎమ్మెల్యేను కోరగా తక్షణమే చేయించాలని అధికారులను ఆదేశించారు.నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమనుగు రవి కుమార్, పిడి డ్వామా రాము, ఆర్ డి ఓ అద్దయ్య, డి యస్ ఓ రాజు,డి ఎల్ పి ఓ హస్మాతుళ్ళ, ఎంపీడీఓ మూర్తి, ఎమ్మార్వోలు సత్యనారాయణ, చెల్లన్నదొర మండల జనసేన అధ్యక్షులు గణేసుల ఆదినారాయణ బీజేపీ మండల అద్యక్షులు ములకపల్లి నరసింహారావు, జనసేన ప్రధాన కార్యదర్శులు ఎవరి పిల్ల పిన్ని మెచినేని సంజయ్, కొవ్వల క్రాంతి కుమార్,దేవిరెడ్డి సుధాకర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రక్త నమూనాల పరీక్షలను పెంచండి

- కీటక జనిత వ్యాధుల నివారణకు కృషి చేయాలి
- సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి

డాక్టర్.సాయి బాబా యాదవ్



**హైదరాబాద్, ఆగస్టు 4 (నిఘా న్యూస్):** వర్షాకాలం కొనసాగుతుంది కావున. ప్రజలకు కీటక జనిత వ్యాధులు సంక్రమించడానికి అవకాశం ఉంటుందని, ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండాలంటే, రక్త నమూనాల పరీక్షల సంఖ్యను తప్పనిసరి పెంచాలని సీనియర్ ప్రజా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ స్పష్టం చేశారు. కింగ్ కోటి క్లస్టర్ పరిధిలోని సుల్తాన్ బజార్ లోని సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి కార్యాలయంలో సీనియర్ ప్రజా ఆరోగ్య అధికారి డాక్టర్ సాయి బాబా యాదవ్ అధ్యక్షతన కింగ్ కోటీ క్లస్టర్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రజలకు వ్యాప్తి చెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. జ్వర లక్షణాలు కనిపించిన వారి రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. తద్వారా వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రాథమిక దశలోనే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. తమ తమ ఆసుపత్రుల పరిధిలోని కాలనీలలో, తదితర ప్రాంతాలలో పర్యటించి సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తల అంశాలను ప్రజలకు వివరంగా వివరించి అవగాహన కల్పించవలసిన బాధ్యత డాక్టర్లదే అని డాక్టర్ల బాధ్యతను గుర్తు చేశారు. అవసరాన్ని బట్టి తదితర ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వెల్లడించారు. వైద్య శిబిరాలు నిర్వహించడం వలన సీజనల్ వ్యాధులను అరికట్టడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులలోనే ఓపి సంఖ్య పెంచాలని అన్నారు. గతం కంటే వైద్య సేవలలో పురోగతి సాధించాలని కోరారు. ప్రభుత్వ వసతి గృహాలను పర్యటించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించాలని వెల్లడించారు.

# వరద బాధితులకు ఆహారం పంపిణీ చేసిన ఎమ్మెల్యే భత్తుల





**కోరుకొండ, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** వృద్ధులు, మహిళలు, పిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధక్షులు శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో ప్రాణాలకు తెగించి సేవలందిస్తున్నారు. మోకాళ్లోతు నీటిలో నడిచి మరి బాధితుల వద్దకు వెళ్లి అండగా నిలుస్తున్నారు. ట్రాక్టర్, జెసిబిలతో విజయవాడలోని సింగ్ నగర్‌లో గల58, 59 డివిజన్ లలో వరద ప్రవాహాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ. సహాయక చర్యలను చేపట్టారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధక్షులు పల్లాశ్రీనివాస్ ఆదేశాల మేరకు జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, దిశా నిర్దేశంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ సహాయ కార్యక్రమాలు ముమ్మరంచేశారు. మంగళవారం రాజానగరం నుంచి ఐదువేల బిర్యానీ ప్యాకెట్లు,5వేలకుపైగా వాటర్ బాటిల్ లను తీసుకువెళ్లి వేలాదిమందికి పంచిన ఆయన బుధవారం కూడా సహాయక చర్యలో పాల్గొన్నారు. వరద ప్రవాహాన్ని ఏమాత్రం లెక్క చేయకుండా నడుము లోతు వరకు నీటిలోకి దిగి, బాధితులకు ఆహారం, పాలు, మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. వారందరికీ ధైర్యం చెప్పారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరిని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారధ్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వరదల్లో చిక్కుకున్న వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలను ట్రాక్టర్లు, జెసిబిలుపై సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వారందరినీ పునరావాస కేంద్రాల్లో ఉంచి, తగిన సౌకర్యాలు కల్పించడంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ కృషి చేశారు.

# మున్నేరు బాధితులకు సిపిఐ ఆహారం అందజేత




**ఖమ్మంద, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** మున్నేరు బాధితులకు సిపిఐ జిల్లా సమితి బాసటగా నిలుస్తుంది. వరద వచ్చిన నాటి నుంచి బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ మనో ధైర్యం కల్పిస్తూ వీలైనంత మేర సహాయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. తొలి రోజే వరద బాధితులకు మంచినీళ్లు, అరటిపండ్లు అందించి తాత్కాలిక ఉపశమనం కలిగించారు. మరుసటి రోజు పెద్ద ఎత్తున ఆహార పొట్లాలు అందించిన సిపిఐ కార్యకర్తలు బుధవారం రూరల్ మండలం రామన్నపేట కాలనీలో వందలాది మంది బాధితులకు ఆహారాన్ని అందించారు. సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ విశాల హృదయంతో బాధితులను అదుకునేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఏనాడు లేనివిధంగా ఒక విపత్తు సంభవించిందని వేలాది ముంది నిరాశ్రయులయ్యాదన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు వీలైనంత త్వరగా ఉపశమన చర్యలు చేపట్టాలని, సహాయ చర్యలను వేగిర పర్చాలన్నారు. ముంపు ప్రాంతాలలో తాగునీరు, విద్యుత్ను పునరుద్ధరించ దంతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని హేమంతరావు కోరారు. అంతకు ముందు త్రీటౌన్ ప్రాంతంలో సిపిఐ ఏరియా కార్యదర్శి నూనె శశిధర్ ఆధ్వర్యంలో నిరాశ్రయులైన పేదలకు భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి,తాటి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు బోజర్ల సూర్యం, పోటు పూర్ణచంద్రావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు మడుపల్లి లక్ష్మణ్, ఇటికాల రామకృష్ణ, శ్రావణ్, శివ, స్థానిక సిపిఐ నాయకులు పీట్ల కృష్ణమూర్తి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఎస్ఎఫ్ఏ చాంపియన్‌షిప్



**హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** భారత్‌లో అతి పెద్ద మల్టీ స్పోర్ట్ స్కూల్ ప్లాట్ ఫామ్ అయిన స్పోర్ట్స్ ఫర్ ఆల్(ఎస్ఎఫ్ఏ) కొత్త ఎడిషన్ చాంపియన్‌షిప్స్ ను నిర్వహించడమే కాకుండా దేశ వ్యాప్తంగా అట్టడుగు స్థాయిలో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని ఎస్ఎఫ్ఏ వ్యవస్థాపక సభ్యుడు, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజాస్ జోషి బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడాకారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఒక బటన్‌ను క్లిక్ చేయడం ద్వారా ప్రతిభను కనిపెట్టడానికి ఒక ఏకీకృత ప్లాట్‌ఫారమ్‌ను నిర్మించామని తెలిపారు. ఈనెల 4న ప్రారంభమైన చాంపియన్‌షిప్స్ 2024-25లో ఇప్పటికే 7 వేల పాఠశాలలకు చెందిన 3.5 లక్షల మంది యువ క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకున్నారని వెల్లడించారు. దేశంలోని 10 నగరాల్లో జరిగే ఈ మెగా ఈవెంట్‌లో 7 వేలకు పైగా దేశంలోని అత్యుత్తమ పాఠశాలల నుంచి లక్షా 50 వేల మంది క్రీడాకారులు పోటీ పడనున్నారని చెప్పారు. పది నగరాల్లో 31 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. తొమ్మిదేళ్ల ఎస్ఎఫ్ఏ చాంపియన్‌షిప్స్ చరిత్రలో తొలిసారి నాగాలాండ్(దిమాపూర్)లోనూ పోటీలు జరగనున్నాయని చెప్పారు.



భారీ వర్షాల నేపథ్యంలో నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై.అమృత జలమండలి అధికారులతో కలిసి డివిజన్ లోని టిఆర్టి క్వార్టర్స్ లో పర్యటించారు. వరద నీరు సవ్యంగా వెళ్లేందుకు వీలుగా మ్యాన్‌హోల్స్ ను శుభ్రం చేయించాలని, లోతట్టు ప్రాంతాలకు వరద నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రోహిత్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

*-నల్లకుంట, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):*

## డాబర్ ఉచిత దంత వైద్య శిబిరం




**హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** నోటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించే దిశగా దేశపు నెం.1 ఆయుర్వేద టూత్ పేస్ట్ అయిన డాబర్ రెడ్ పేస్ట్, సాథీ కేర్స్, రిలయన్స్ ఇండియా లిమిటెడ్తో చేతులు కలిపి హైదరాబాద్, చెన్నైలోని ఎంపిక చేసిన రిలయన్స్ స్టోర్లలో ఉచిత దంత తనిఖీ శిబిరాలను నిర్వహించిందని డాబర్ మార్కెటింగ్, ఓరల్ కేర్ హెడ్ అగస్టస్ డేనియల్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జర్నల్ ఆఫ్ క్లినికల్ అండ్ డయాగ్నోస్టిక్ డెంటిస్ట్రీలో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, కేవలం 14 శాతం మంది భారతీయులు మాత్రమే క్రమం తప్పకుండా దంత వైద్యుడిని సందర్శిస్తున్నారని వెల్లడించడం ఆందోళనకరమైన విషయం అన్నారు. ఆరోగ్యకరమైన, సమస్య లేని దంతాల కోసం ప్రతి భారతీయ ఇంటికి ఉత్తమమైన ఆయుర్వేదం, ఆధునిక విజ్ఞానాన్ని తీసుకు రావడానికి డాబర్ రెడ్ పేస్ట్ ఉందన్నారు.

## భారీ వర్షాలకు కూలిన ఇళ్లను జెసిబితో తొలగింపు




**తూప్రాన్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 15వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లను శిథిలావస్థలో ఉన్న ఇండ్లను తీసి వేయవలసిందిగా వార్డు ప్రజలు కోరగా వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ జెసిబి సహాయంతో తీసివేయ వలసిందిగా మున్సిపల్ ఉద్యోగులను ఆదేశించగా వెంటనే స్పందించిన మున్సిపల్ సిబ్బంది జెసిబి సహాయంతో సురక్షితంగా తీసివేయడం జరిగింది. అనంతరం గ్రంథాలయంలో వర్షపు నీటికి ఏర్పడ్డ నాచుని బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయాల్సిందిగా పారిశ్రామిక సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లెర జ్యోతి, రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, జమాల్పూర్ నర్సోజి పాల్గొన్నారు.

## కోదండరాంను సన్మానించిన జర్నలిస్టు నేతలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులుగా నియమితులైన తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ కు గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ నాయకులు అభినందనలు తెలిపారు. బుధవారం హైదరాబాద్ లోని చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ఆయనకు జరిగిన పౌర సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ను పూలబొకే, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, నాయకులు తన్నీరు శ్రీనివాస్, యర్రమిల్లి రామారావు, పులిపలుపుల ఆనందం, సీహెచ్ వీరారెడ్డి తదితరులు ప్రొఫెసర్ కోదండరాంను సన్మానించారు.

## రోడ్డు ప్రమాదంలో ఐలయ్య మృతి



**ధర్మపురి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** నియోజకవర్గం ధర్మారం మండలం దొంగ తుర్తి గ్రామానికి చెందిన పొలగాని ఐలయ్య గొర్రెల కాపరి గొర్రెలను మేపడానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈనెల1వ తేదీన గుర్తు తెలియని వ్యక్తి పల్సర్ ద్విచక్ర వాహనం అతివేగంగా నడుపుకుంటూ వచ్చి ఐలయ్య ను బలంగా ఢీకొట్టాడు. ఐలయ్యకు తల,వెన్నుపూస, మెడ రక్తం గాయాలు అయినాయి. వెంటనే చికిత్స కోసం కరీంనగర్ లోని శ్రీ లక్ష్మీ నరసింహ ఆసుపత్రికి తరలించారు.అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా ఐలయ్య మృతి చెందాడు.మృతుని కొడుకు ప్రశాంత్ ఫిర్యాదు చేయగ పల్సర్ ద్విచక్ర వాహనం, నడుపుతున్న వ్యక్తిపై ధర్మారం ఎస్ఐ శీలం లక్ష్మణ్ కేసు నమోదు చేశారు.

# వరద బాధితులకు ఆహారం పంపిణీ చేసిన రామసేన

**గోకవరం, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ధైర్యం ఇస్తూ, ఎవరికీ కష్టం వచ్చినా తాను ఎల్లప్పుడు ముందుంటానని నిరూపిస్తున్నారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు. భారీ వర్షాల కారణంగా వరదలో చిక్కుకొని ఆకలితో అలమటిస్తూ, అష్ట కష్టాలు పడుతున్న విజయవాడ వరద బాధితులకు కంబాల శ్రీనివాసరావు అండగా నిలిచారు. ఆయన మన దేశంలో లేనప్పటికీ విజయవాడలోని వాస్తవ పరిస్థితులు, వరదల్లో అక్కడ ప్రజలు పడుతున్న కష్టాలు, బాధలను, వారి దయనీయ స్థితిని చూసి చలించి పోయారు, ఎవరికి కష్టమొచ్చినా తన కష్టంగా భావించే ఆయన తక్షణమే వరదలు చిక్కుకున్న బాధితులకు సహాయ సహకారాలు అందించాలని రామసేన సభ్యులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన రామసేన సభ్యులు నిన్న సాయంత్రం నుంచి రాత్రి పగలు కష్టపడి, శ్రమించి మూడు వేల మందికి భోజనం ప్యాకెట్లు తయారు చేసారు. భోజనం ప్యాకెట్లను ఆరు వేల వాటర్ ప్యాకెట్స్ ను రెండు వాహనాల్లో వారే స్వయంగా సంసిద్ధమై విజయవాడకు తరలి వెళ్లి వరద ప్రాంతాలైన రామరాజు నగర్, విద్యా ధారపురం, చిట్టినగర్, సింగ్ నగర్, కంసాలిపేట, పలు ప్రాంతాల్లోని వరద బాధితులకు రామసేన సభ్యులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు ఆమెరికా నుంచి విడుదల చేసిన వీడియో ద్వారా మాట్లాడుతూ వరదల కారణంగా విజయవాడలో ఏర్పడిన దయనీయ



పరిస్థితులు చూసి తనకు ఎంతో బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు రాత్రి పగలు తిరుగుతూ ప్రజా సేవలు అందిస్తున్నారని, అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరద బాధితులకు ఎన్నో సేవలందిస్తున్నారని అన్నారు. తను ఆమెరికా లో ఉన్నపటికి విజయవాడలోని ప్రజల పరిస్థితిలను చూసి నా మనసు అంత అక్కడే ఉందన్నారు. తమ వంతు సహాయంగా వరద బాధితులకు సహాయం చేయాలని రామసేన సభ్యులకు ఆదేశించగా రామసేన సభ్యులు, దేవిచౌక్ సేవకులు,తన సిబ్బంది కలిసి రాత్రి పగలు శ్రమించి మూడు వేల మందికి భోజనం ప్యాకెట్లు తయారు చేసి, వాటితో పాటు ఆరువేల వాటర్ ప్యాకెట్లు రెండు వాహనాలలో స్వయంగా పంపిణీ చేయడానికి విజయవాడ బయలుదేరి వెళ్లారని తెలిపారు. రానున్న కాలంలో ఇటువంటి విపత్తు పరిస్థితులు మరల తలెత్తకూడదని దేవుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అనంతరం రామసేన సభ్యులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతూ, ప్రతిక్షణం ప్రజలకు సేవ చేయడంలోనే తనకు ఆనందం ఉందని, పరితపించే ఏకైక వ్యక్తి విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎంతో కష్టపడి వరద బాధితులకు సహాయం చేస్తున్నప్పటికీ, తమ వంతు సహాయంగా బాధితులకు అండగా నిలుస్తున్నామని వెల్లడించారు. ఎంతో దూరం నుంచి విజయవాడ వచ్చి సహాయ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని వరద బాధితులకు ఆహారం, త్రాగునీరు అందించిన విశ్వ హిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావును, వారి సిబ్బందిని, విజయవాడ చెందిన పలు శాఖల అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, సత్తి వెంకట రెడ్డి, మందపాటి సతీష్, వానం శ్రీను, దేవి చౌక్ సేవకులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతీ ఇంటికి సాయం





## నేలకొండపల్లిలో మంత్రి పొంగులేటి పర్యటన

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** ముంపు బాధితులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని, నష్టపోయిన ప్రతీ ఇంటికి సాయం అందిస్తామని, ఎవరూ అధైర్య పడొద్దని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల, రామన్నపేట దానవాయిగూడెం గ్రామాల్లో, నేలకొండపల్లి మండలంలోని చెరువుమదారం, కట్టుకాచారం రామచంద్రాపురం, సుర్దేపల్లి గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. రహదారుల మరమ్మత్తులు, తక్షణ సహాయం, బాధితుల వివరాల సేకరణ పై అధికారులకు తగు సూచనలు చేశారు. అధికారులు సర్వే ప్రక్రియ వెంటనే చేపట్టి, పూర్తి చేయాలన్నారు. సర్టిఫికెట్లు, పుస్తకాలు నష్టపోయిన వారికి తగు న్యాయం చేస్తామన్నారు. తడిసిన బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తామన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీవో జి.గణేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, మునిసిపల్ డిఇ ధరణి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో ఎమ్మెల్యే కోరం పర్యటన

## పునరావాస కేంద్రాలు ఏర్పాటు



**ఇల్లందు, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** ఇల్లందులో కురిసిన భారీ వర్షానికి పట్టణంలోని బుగ్గవాగు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్నందున బుగ్గవాగు ఆనుకొని ఉన్న మూడోవార్డు ఐదో వార్డ్ 20వ వార్డులోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అధికారులతో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా అక్కడికి తరలించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకి ధైర్యం కల్పిస్తూ మీకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూస్తారని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సకాలంలో బుగ్గవాగు ప్రక్షాళన చేయకపోతే ఇంతటి భారీ వర్షానికి బుగ్గవాగు లోతట్టు ప్రాంతాల్లో భారీ నష్టం జరిగి ఉండేదని అభిప్రాయపడ్డారు. ముందు చూపుతో బుగ్గవాగు ప్రక్షాళన చేపించాం కాబట్టి ఎలాంటి నష్టం జరగలేదని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మడుగు సాంబమూర్తి మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డానియల్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి ఎమ్మార్వో రవి సీఐ సత్యనారాయణ అంకుషావలి మున్సిపల్ డిఈ.కే.మురళి ఏఈ కుమార్ స్వామి మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య చట్టాలను అమలు చేయాలి

- నీలిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో శిక్షణ
- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.టి.రఘునాథ్ స్వామి



మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ జారీ చేసిన సూచనల మేరకు డా.టి.రఘునాథ్ స్వామి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆధ్వర్యంలో బుధ వారం నీలిమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర జిల్లా స్థాయి ఉన్నత అధికారులతో కీసర డివిజన్ పరిధిలోని ప్రైవేట్ హాస్పిటల్స్, డయాగ్నస్టిక్ సెంటర్‌ల మేనేజింగ్, మెడికల్ డైరెక్టర్లు, గైనకాలజిస్ట్, రేడియాలజిస్టులు, పాథాలజిస్టులకు, పర్యవేక్షణపై ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, ప్రీ-కాన్సెప్షన్ మరియు ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ (పిసిపిఎన్ డిటి) చట్టం, గర్భం యొక్క వైద్య రద్దు (ఎమ్ టి పి) చట్టం, సరోగసీ చట్టం, ఆయుష్మాన్ భారత్ యొక్క అమలు, వెక్టర్-బోర్న్ కమ్యూనికేబుల్ డిసీజెస్, రొటీన్ ఇమ్యునైజేషన్, చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన అన్ని చట్టాలను సమర్థవంతంగా అమలు చేసేందుకోసం నిర్వహించిన ఈ ఓరియంటేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన వారిని ఉద్దేశించి అదనపు కలెక్టర్ (పట్టణ స్థానిక సంస్థలు) రాధికా గుప్తా మాట్లాడారు. ప్రైవేట్ హెల్త్‌కేర్ నిపుణులు పూర్తి సమాచారం, చట్టపరమైన నియంత్రణ ప్రమాణాలకు కట్టుబడి ఉండేలా ఈ శిక్షణలు అవసరమని అన్నారు. రోగి హక్కులను పరిరక్షించడానికి, నైతిక వైద్య విధానాలను నిర్ధారించడానికి ప్రజారోగ్య ప్రమాణాలను నిర్వహించడానికి రూపొందించబడిన ముఖ్యమైన ఆరోగ్య చట్టాలను ఎలా అమలు చేయాలి, పర్యవేక్షించాలి అనే దానిపై క్లిష్టమైన మార్గదర్శకత్వాన్ని ఈ శిక్షణ కార్యక్రమం అందిస్తుంది అన్నారు. డాక్టర్ రఘునాథ్ స్వామి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మాట్లాడుతూ ఈ శిక్షణలు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో విధానాలను ప్రామాణీకరించడానికి, సంరక్షణ నాణ్యతలో ఏకరూపతను నిర్ధారించడానికి ఆడిట్‌లు, తనిఖీలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను సిద్ధం చేయడంలో సహాయపడతాయని తెలిపారు.

# ఈనెల 7న.. మద్యం దుకాణాల బంద్

- ఆందోళన బాటలో ప్రభుత్వ మద్యం దుకాణాల సిబ్బంది
- సమ్మె నోటీసు అందజేసిన కార్మికులు



**ఏలూరు/ఉంగుటూరు, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** గత ఐదేళ్లుగా ప్రభుత్వ మద్యం దుకాణాలలో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సేల్స్ మెన్లు,సూపర్వైజర్లుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఈ నెల 7న రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నామని ఉంగుటూరు మండల ఉద్యోగులు వెల్లడించారు. ఈ మేరకు ఏలూరులో మద్యం డిపో మేనేజర్ దేవదత్తుకు సమ్మె నోటీస్ ఇచ్చినట్లు తెలిపారు. అక్టోబర్ ఒకటి నుంచి ప్రయివేట్ మద్యం దుకాణాలను నిర్వహిస్తామని కూటమి ప్రభుత్వం నూతన మద్యం విధానాన్ని తీసుకువచ్చే నెపంతో ఇంతకాలం పనిచేసిన తమకు ఉద్యోగ,ఆర్థిక భద్రతలు కల్పించిన తరువాతే కొత్త మద్యం విధానం వైపు వెళ్లాలని,అప్పటివరకు తమ ఆందోళన, దీక్షలు కొనసాగిస్తామని ఉంగుటూరు మండల నాయకులు మూల సురేష్, రావి రాజేష్ వెల్లడించారు. ఏపీ రాష్ట్ర బేవరీస్ కార్పొరేషన్ కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు మేరకు 7న మద్యం దుకాణాలను మూసేసి బంద్ పాటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సాయి,శ్రీను, దుర్గారావుతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తోనే ఆరోగ్యం: ఎమ్మెల్యే



**మాడుగుల, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా బుధవారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పౌష్టికాహార వారోత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం చేకూరగలదని చెప్పారు. ఈ సందర్భంగా పౌష్టికాహార స్టాల్స్ ను పరిశీలించారు.

# హనుమాన్ దేవాలయం.. పునర్నిర్మాణానికి అర్చకుల అంగీకారం




**అంబర్ పేట్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ బుర్జుగల్లీలో ని హనుమాన్ టెంపుల్ పునర్ నిర్మాణంపై హనుమాన్ బాల బృందం, దేవస్థానం సేవాసమితి ప్రతి నిధులకు మధ్య బుధవారం చర్చలు జరిగాయి. ఇటీవల హనుమాన్ దేవాలయం పునర్ నిర్మాణానికి దేవాలయ పురోహితులు అంగీకరించారు. ఈ విషయాన్ని హనుమాన్ బాల బృందం సభ్యులు అంబర్ పేట దేవస్థాన సేవా సమితి దృష్టికి తీసుకువెళ్లి వారిని ఆహ్వానించారు. బుధవారం దేవస్థానం సేవాసమితి చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, ప్రధాన సలహాదారులు దుర్గా ప్రసాద్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గిరిధర్ గౌడ్, రాజు, మల్లికార్జున్ గౌడ్, శ్రీధర్ గౌడ్, సుధాకర్, కిషోర్ లు హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి హనుమాన్ బాల బృందం సభ్యులు, దేవాలయ పురోహితులతో చర్చలు జరిపారు. అందరి అంగీకారం లభించడంతో త్వరలో హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభిస్తామని దేవస్థాన సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ బాల బృందం ప్రతినిధులు సంజీవాచారి, లచ్చయ్య గుప్తా, గోపాల్ రెడ్డి, సాయి యాదవ్,హనుమంత్ యాదవ్, బబ్లు, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సుధాకర్,బ్రహ్మచారి, పురోహితులు సుభాష్ పంతులు, ప్రశాంత్ పంతులు, వెంకటేష్ పంతులు, రాకేష్ శర్మ, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



**నూతనంగా భాద్యతలు చేపట్టిన బాలాపూర్ మండల ఎమ్మార్వో సంధ్యా రాణిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించిన నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు కామోజీ తిరుపతయ్య, కోటయ్య, సైదులు, మురళీ, శ్రీను, నాగరాజు తదితరులు. ఈ సందర్భంగా నాదర్ గుల్ లోని సున్నం చెరువు ఎఫ్టిఎల్ పరిధిలో స్థలాన్ని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాచేశారని, అక్రమ నిర్మాణాలు నిర్మించారని ఫిర్యాదు చేశారు.**

*-బాలాపూర్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):*

# మృతుని కుటుంబానికి 40 వేల సాయం



**పెబ్బేరు, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో కొద్ది రోజుల క్రితం బ్యాంకు కృష్ణయ్య వ్యక్తి మరణించడం జరిగింది. గుమ్మడం బ్యాంకులో కృష్ణయ్య వర్కర్ గా పని చేస్తూ చుట్టుపక్కల గ్రామంలో సంబంధించిన పనులు చేస్తూ నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేకమైనటు వంటి సేవలు చేసేవారు. బ్యాంక్ కృష్ణయ్య అకస్మాత్తుగా చనిపోవడం వల్ల అతని సేవలను గుర్తు చేసుకుని కృష్ణయ్య కుంటుంబానికి అండగా ఉందామని పాతపల్లి గ్రామస్తులు సోషల్ మీడియా వేదికగా గ్రామ ప్రజలు, యువకులు కొందరు వారికి తోచిన విధంగా 40వేల రూపాయలను బుధవారం కృష్ణయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పి.రవీందర్ నాయుడు, గ్రామస్తులు ఎం.నగేష్, పి.రామచంద్రయ్య, ఎం.వెంకటయ్య, ఎం.రాముడు, పి.ఉషనయ్య, బి.ఉషనయ్య, కే.శ్రీనివాస్ గౌడ్, జి.శ్రీ రాములు ఎం.బీచుపల్లి, పి.మహేష్ టీచర్ ఎం.రాజశేఖర్, జి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**నాగారం, సెప్టెంబర్ 5 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరి ధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూలులో పిల్లలకు మధ్యాహ్న భోజనం విధి విధనాలపై బుధవారం నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశిస్తూ స్వయంగా స్కూల్ పిల్లలు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చంద్రారెడ్డి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాములు సహచర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల తీరు మార్చుకోవాలి

## కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్



**ముస్తాబాద్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ గుండాయిజాన్ని పెంచిపోషిస్తున్నదని భవిష్యత్తులో దాడులకు ప్రతి దాడులు తప్పవన్నారు. భారీ వర్షాల కారణంగా వరదలతో ఇబ్బంది పడుతున్న ఖమ్మం ప్రజలకు అండగా బీఆర్ఎస్ పార్టీ పక్షాన కలిసి నిత్యవసర సరుకులు,ఆర్థిక సహాయం అందించడానికి వెళ్లిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, సబితాఇంద్రారెడ్డి,జగదీశ్వర్ రెడ్డి,అజయ్ కుమార్ ఉన్న వాహనాన్ని అడ్డుకొని,రాళ్లతో గూండాల తీరుగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు దాడి చేయడం అప్రజాస్వామికమని ఈ దాడిని ఖండిస్తున్నామని కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి పేర్కొన్నారు. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే దాడికి ప్రతి దాడి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కంచం నర్సింలు, ఎండి జహంగీర్, కోడె శ్రీనివాస్, కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షుడు వంగూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై అవగాహన




**పెబ్బేరు, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** మహిళా సాధికారత కేంద్రం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చెలిమిళ్ల గ్రామంలో 'బేటీ బచావో బేటీ పడవో' పథకం, గర్భస్థ శిశు లింగ నిర్ధరణ నిషేధ చట్టం, పనిచేసే చోట లైంగిక వేధింపులు, గృహ హింస, మిషన్ శక్తి పథకంపై మహిళా సాధికారత కేంద్రం బృందం జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి, ఫైనాన్స్ స్పెషలిస్ట్ సుమ అవగాహన కల్పించారు. మహిళా సాధికారత కేంద్రం వనపర్తి జిల్లాలో పెరుగుతున్న నేరాల దృష్ట్యా మారుతున్న చట్టాల కనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పిల్లలకు నిరుద్యోగ యువత యువతుల కోసం ఎన్నో రకాలైన చట్టాలను స్కీం లను అమల్లోకి తీసుకురావడం జరిగిందని పథకాలపై అవగాహన కల్పించారు. పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు పోషో యాక్ట్ 2013 మరియు గృహ హింస చట్టం 2005 ప్రకారం అదే విధంగా ప్రభుత్వ పథకాల గురించి నిరుద్యోగ యువతీ యువకుల కోసం పీఎం కెవివై పథకాల గురించి మహిళా శక్తి పథకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆధిశేషు, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, రైతులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు రైయిన్ కోట్స్, జాకెట్లు పంపిణీ




**నాగారం, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపల్ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు, వాటర్ మ్యాన్ లకు ఎలక్ట్రిషన్లకు, రైన్ కోట్స్, రేడియం జాకెట్లు, హ్యాండ్ గ్లోవ్స్ పంపిణీ. బుధవారం నాగారం పురపాలక సంఘ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు, ఎలక్ట్రిషన్లకు, వాటర్ మ్యాన్ లకు రైన్ కోట్ లు, హ్యాండ్ గ్లోవ్స్, రేడియం జాకెట్లు లను నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రాజేంద్ర కుమార్,18వ వార్డు కౌన్సిలర్ పంగ హరిబాబు, 19వ వార్డ్ కౌన్సిలర్ సుర్వి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండలం కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన వీరయ్యకు ముఖ్యమంత్రి సహయ నీది ద్వారా మంజురైన 33 వేల చెక్కును హైదారాబాద్ లోని ఎల్బీనగర్ లో బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు నెమ్మది శ్రవణ్ కుమార్ అందజేశారు.**

*-ఎల్బీ నగర్ సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):*

# ప్రశాంతంగా ఉత్సవ నిర్వహణకు సహకరించాలి

## మల్కాజ్గిరి డిసిపి పద్మజ

**ఉప్పల్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** గణేష్ ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, శాంతి భద్రతలకు విగాథం కలిగించకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మల్కాజ్ గిరి డీసీపీ పద్మజ సూచించారు. రానున్న వినాయక చవితి పండుగ దృష్ట్యా మల్కాజ్గిరి డివిజన్ పరిధిలోని పోలీసులు, ట్రాఫిక్, జిహెచ్ఎంసి, మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారులు, సిబ్బందితో పాటు గణేష్ మండప నిర్వాహకులతో ఉప్పల్ లో డిసిపి సమన్వయ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరగనున్న గణేష్ ఉత్సవాలకు మండప నిర్వాకులు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటు సంబంధిత శాఖల పొందాలని తెలిపారు. అనుమతులను పొందాలని సూచించారు. ప్రతి పండగలకు, ఉత్సవాలకు, ఊరేగింపులకు, శోభాయాత్రలకు పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, అలాగే మండప నిర్వాహకులు, భక్తులు పోలీసులకు సహకరిస్తూ సమన్వయంతో ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా నిర్వహించుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను ఆయా చెరువుల వద్ద సంబంధిత శాఖల అధికారులు కల్పిస్తున్నారని వాటిని ఉపయోగించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. గణేష్ నిమజ్జన శోభాయాత్రలను అర్ధరాత్రి వరకు నిర్వహించి ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా సాధ్యమైనంత త్వరగా ముగించాలని డిసిపి సూచించారు. అలాగే శోభాయాత్రలో కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల ఏర్పాట్లు, విద్యుత్ దీపాల ఏర్పాట్లతోపాటు ఇతరాత్రా విషయాల్లో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నిబంధనలకు అనుగుణంగానే సౌండ్ బాక్స్ లు, సౌండ్ సిస్టం లను ఏర్పాటు చేయాలని తెలిపారు. పండుగలను సంస్కృతి, సాంప్రదాయాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. విగ్రహాల నిమజ్జన సమయంలో చెరువుల వద్ద వాహనాల వరస పద్ధతిని పాటించి అధికారుల సూచనల మేరకు నిమజ్జనం చేయాలని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,




కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మండప నిర్వహకులతో సమావేశాలను ఏర్పాటు చేసి గణేష్ ఉత్సవాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వీలును బట్టి ప్రతి మండపం వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనానికి ఫిట్ నెస్ ఉన్న వాహనాలను, అనుభవం కలిగిన డ్రైవర్లను మాత్రమే వినియోగించాలని తెలిపారు. నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేస్తున్నామని డిసిపి అన్నారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకున్న



వెంటనే స్థానిక పోలీసులకు కానీ, సంబంధిత అధికారులకు కానీ సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి, మల్కాజ్గిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి, మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి, ఉప్పల్, మేడిపల్లి, ఘట్కేసర్, నాచారం, పోచారం, మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు మండపనిర్వాకులు పాల్గొన్నారు.

## వలిగొండ ఎస్సైగా యుగేందర్ గౌడ్ బాధ్యతలు




**వలిగొండ, సెప్టెంబరు 4 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల నూతన ఎస్సైగా వి యుగంధర్ గౌడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీలో భాగంగా పోచారం ఐటీ కార్డు నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు ఇక్కడ పనిచేసిన ఎస్సై డి మహేందర్ లాల్ ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ బదిలయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకొని పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## గవర్నర్ ను కలిసిన గూడూరు



**వలిగొండ, సెప్టెంబరు 4 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవ వేడుకలు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కూడా విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించ వలసిందిగా రాష్ట్ర గవర్నర్ కి విజ్ఞప్తి చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి. ఈ సందర్భంగా రజాకార్ సినిమా గురించి గవర్నర్, నారాయణ రెడ్డి మధ్య చర్చకు రాగ వారం రోజుల లోపు కలిసి రజాకార్ సినిమా చూద్దాం అని గవర్నర్ అన్నారు.

## ముంపు ప్రాంతాలలో ఎంపీ రఘురాంరెడ్డి పర్యటన



**ఖమ్మం, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి బుధవారం పలుచోట్ల పర్యటించారు. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు, ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నగరంలోని 48వ డివిజన్ ఎఫ్ సీఐ గోదాం ప్రాంతంలో పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, కొప్పుల చంద్రశేఖర్, జిల్లా మైనారిటీ నాయకులు ఎండీ. ముస్తఫా యువజన నేత ఉత్తేజ్, ఆళ్ళ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య కాలనీ నూతన కార్యవర్గం



**మేడిపల్లి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 1వ వార్డ్ కి చెందిన అయోధ్యకాలనీ నూతన కార్యవర్గం ఏర్పడిన శుభ సందర్భంగా మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ను కాలనీ ప్రెసిడెంట్ ప్రభాకర్, జనరల్ సెక్రటరి వెంకన్న, అనిల్, రమణా రెడ్డి, ఎండీ కైసర్, వెంకటయ్య, రాంకిషన్ రావు, నరసింహ, శ్రీనివాస్ గౌడ్, దుర్గయ్య, క్రాంతి రెడ్డి, దేవేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్పొరేటర్లు పప్పుల అంజి రెడ్డి, అల్వాల దేవేందర్ గౌడ్, కార్పొరేటర్ సుభాష్ నాయక్, బుచ్చి యాదవ్ తవిటి ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్కెనపల్లి ముంపు బాధితులను ఓదార్చిన కలెక్టర్

**సిద్ధిపేట, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో అధిక వర్షాల వలన ముంపుకు గురైన వారికి నంగునూర్ మండల తహశీల్దార్ సరిత అందుబాటులో ఉన్న రైతు వేదికలో తాత్కాలిక పునరావాసాన్ని కలిపించడంతో అక్కడ ఉంటున్న బాధితులను సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి బుధవారం వారిని కలిసి వారికి మనో ధైర్యాన్నిచ్చారు. వర్షలతో ఇల్లు ముంపునకు గురైన వారికి, ఇల్లు కూలిపోయిన వారికి సకాలంలో ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా ఆదుకుంటామన్నరు. అక్కెనపల్లి రైతు వేదికలో ఇదే గ్రామానికి చెందిన 23 మంది బాధితుల కుటుంబాలు కూలిపోగా, 53 మంది ముంపు బాధితులకు నంగునూర్ తహశీల్దార్ సకాలంలో తాత్కాలిక పునరావాసం కల్పించినందుకు కలెక్టర్ అభినందించారు. భాదితులకు శాశ్వత గృహ నిర్మాణాలను చేపట్టుకొనుటకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆర్జీలు పెట్టుకున్నట్లైతే పరిశీలించి సకాలంలో నిర్మాణ పనులు చేపట్టుటకు నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు. వైద్యాధికారులను పంపి అందరికి వైద్య పరిక్షలు చేయిస్తామని, ఆహరం ఇతర అవసరాలకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాటు చేయాలని బాధితుల పూర్తి వివరాలతో త్వరగా పూర్తి నివేదిక మరియు ప్రతిపాదనలు పంపాలని నంగునూరు తహసీల్దార్ సరిత ను ఆదేశించారు.



చెరువు బ్యాక్ వాటర్ తో ఇండ్లు ఎఫెక్ట్ అవుతున్నాయి కాబట్టి చెరువులో వాటర్ తగ్గించే ఏర్పాట్లను పరిశీలించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. వారి వెంట కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ అనురాధ తదితర అధికారులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో 13 గొర్రెల మృతి

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి

**ముస్తాబాద్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** ఒక వైపు అమ్మ ఆక్సిజన్ తో పోరాటం. మరో వైపు కుటుంబ పోషణ కోసం ఆరాటం. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి. బుధవారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై 13 గోర్ల మృత్యువాత పడ్డ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు బత్తుల మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారుజామున గొర్ల మంద నుంచి శబ్దాలు రావడంతో వెళ్లి చూడగా చనిపోయి ఉన్నాయని తెలిపారు. మంద చుట్టూ ఏర్పర్చిన ఇనుప కంచకు షెడ్డు పైనుండి ఇంటిలోకి ఉన్న విద్యుత్ సర్వీస్ వైరుతో ప్రమాదం జరిగినట్టు గమనించి వైరు తీసేవేయగా అప్పటికే 13 గోర్లు మృతి



చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. ఒకవైపు తన అమ్మ ఇంటిలోనే అనారోగ్యానికి గురై ఆక్సిజన్ తో పోరాడుతున్న సమయంలోనే మరో వైపు గోర్లు మృతి చెందడంతో శోక సముద్రంలో మునిగిపోయాడు. బాధితునికి ముగ్గురు ఆడపిల్లలు ఉండడంతో మరింత కుటుంబ పోషణ కరువైందని వాపోయాడు. జీవనాధారమైన గోర్లు మృతి చెందడం తో దిక్కుతోచని స్థితిలో ఉన్నానని పేర్కొన్నారు. ఎవరైనా దయనీయులు సహాయం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

## నిండుకుండలా ముస్తాబాద్ పెద్ద చెరువు



### కాంగ్రెస్ ఆధ్వర్యంలో గంగమ్మకు పూజలు

**ముస్తాబాద్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు నిండి మత్తడి దూకుతుండడంతో పట్టణ ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువును వీక్షించడానికి తరలి వస్తున్నారు. బుధవారం ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి మత్తడి దూకే దృశ్యాలను వీక్షించి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాలం కాదన్నా వాళ్ళ నోరు ప్రకృతి మూయించిందని, వరుణుడు కరుణించి రాష్ట్రంలో ప్రాజెక్టులు చెరువులు కుంటలు నింపిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాలం ఇలాగే అయిందని గుర్తు చేశారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టిన తొమ్మిది నెలలకే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి రైతులకు అండగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తుండడంతో హర్షిస్తున్నామన్నారు. అధిక వర్షపాతంతో నష్టపోయిన ప్రాంతాల ప్రజల బాగోగులు ఎప్పటికప్పుడు సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకుంటూ వారిని అన్ని విధాలుగా ఆదుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి, అగుల్ల రాజేశం, ప్రతాప్ రెడ్డి తోట ధర్మేందర్, జంగ భూమరాజం, మహిపాల్, నవీన్ శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు

### డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ వి.పి గౌతమ్

**మధిర, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** మంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ వి.పి గౌతమ్ ఆదేశించారు. బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధిలో వరదకు గురి అయిన ప్రాంతాలలో తీసుకున్న చర్యలను గురించి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రైనేజీలను శుభ్రపరుచుటకు అవసరమైన సపాయి కార్మికులను తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసుకోవాలన్నారు. రహదారులపై ఏర్పడిన చెత్తను మురుగును తొలగించేందుకు కావలసిన మెషినరీని,



జెసిబి లను, ఆటోలను, ట్రాక్టర్లను ఎంగేజ్ చేసుకోవాలన్నారు. వరద ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులను వెంటనే చేపట్టాలన్నారు. ధ్వంసం అయిన రోడ్ల యొక్క వివరాలను అడిగి తెలుసుకుని, అట్టి రోడ్లను ప్రస్తుతము తాత్కాలిక మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలన్నారు. వరద బాధితుల వివరాలను సేకరించి,సూచించిన ఫార్మాట్లో తక్షణమే మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలన్నారు. వరద బాధితులకు నిత్యాసర వస్తువులను వార్డు ఆఫీసర్లు తక్షణమే అందజేయవలనని. ఈ కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ కమ్ అప్పిలేట్ మున్సిపల్ కమిషనర్ షహీద్ మసూద్, వరంగల్ మధిర మున్సిపల్ కమిషనర్ సఫి ఉల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహశీల్దార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శిధిలా వ్యవస్థకు చేరిన ఈరవెన్ను ఆరోగ్య కేంద్రం

### చెట్ల కిందనే చిన్న పిల్లల వ్యాక్సినేషన్






**పాలకుర్తి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** తరచూ వైద్య సిబ్బందిని నిందించే అధికారులు పల్లె దావఖానల పై కూడా కాస్త దృష్టి పెట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు, జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం శిథిలా వ్యవస్థకు చేరింది. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూలెందుకు సిద్ధంగా ఉన్న ఈ భవనంలోనే పల్లె దావఖాన కూడా నిర్వహిస్తున్నారు. సిబ్బంది నిత్యం బిక్కుబిక్కు మంటూ విధులు నిర్వహిస్తున్నారు. భవనం పూర్తిగా రంగు మారి వర్షాలకు నాని గోడలు పగులు ఏర్పడ్డాయి. ఇటీవల పై పెచ్చులూడి కింద పడ్డాయి. ప్రమాదం కూడా తప్పింది. గర్భిణీలు, చిన్నారులకు టీకాలు ఇచ్చే సమయంలో పై పెచ్చులు ఊడితే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని సిబ్బంది వాపోతున్నారు. ఆలయ ప్రాంగణమే వ్యాక్సినేషన్ కేంద్రం శిధిలా వ్యవస్థలో బిల్డింగ్ ఉండగా వర్షాలు పడుతుండ డంతో కూలుతుందోన్న భయంతో ఆరోగ్య సిబ్బంది ఆలయ ప్రాంగణాన్ని కేంద్రంగా చేసుకొని బుధవారం వాక్సినేషన్ చేపట్టారు. పాలకులు, అధికారులు చొరవ తీసుకొని శాశ్వత భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరుతున్నారు.

### కూలిన ఇండ్లను పరిశీలించిన వడ్లకొండ



**సిద్ధిపేట, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని జప్తి నాచారం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున మూడు ఇల్లు కూలిపోయినాయి, మరో ఐదు ఇల్లు శిథిలావస్థలో ఉన్నాయి. విషయం తెలుసుకున్న, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యూ సి అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్ వెంటనే బాధితుల వద్దకు చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇల్లు పూర్తి స్థాయిలో కూలిపోయిన బాధితులు అవునూరి పద్మ, ముస్త్యాల రఘు, మాష్టి వెంకటయ్యలై కాగా మరో ఐదు ఇండ్లు శిథిలావస్థలో ఉన్నాయన్న విషయం వెంటనే కొండపాక తహశీల్దార్ కు సమాచారం అందించి బాధ్యతలకు తాత్కాలిక పునరావాసం కలిపించాలని కొరినారు. వారు వెంటనే స్పందించి ఇండ్లు కూలిపోయిన బాధితులకు గ్రామంలో ఎక్కడైనా నివాసం ఉండడానికి మా అధికారులను పంపించి ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. రవీందర్ గౌడ్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సి సెల్ గ్రామ అధ్యక్షులు ఎం కిషన్, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు ముస్త్యాల రఘు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సంజీవ్,కర్ణాకర్, భాను, అనిల్, తదితరులు ఉన్నారు.

### సీఎంఆర్ఎఫ్ అందజేసిన మేయర్ అమర్ సింగ్



**మేడిపల్లి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో 26వ డివిజన్ కు సంబంధించిన ఏడు సీఎం సహాయ నిధి చెక్కులను అందించడం జరిగింది. సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్భందువునిగ ఆదుకుంటుందని తెలిపారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. బాధితులు అవసరమైన సమయాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగప ర్చుకోవాలన తెలిపారు. పేదల సంక్షేమనికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తుందన్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకుకొండంత అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజలు లబ్ది పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్, సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, దేవేందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సహాయం

## మండల కాంగ్రెస్ నాయకులు గంగాధర్



**డోర్నకల్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** భారీ వర్షాలతో ఆకేరు ప్రవాహానికి ఇళ్లల్లోకి నీరు రావడంతో బాధిత కుటుంబాలకు తాళ్లూరి బాబు యూత్ ఆధ్వర్యంలో 110 కుటుంబాలకు బియ్యం నిత్యావసర సరుకులు సొంత ఖర్చులతో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ ఆదేశంతో పంపిణీ చేసిన తాళ్లూరి బాబు తనయుడు మండల కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి గంగాధర్ అన్నారు. బుధవారం మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో యూత్ నాయకులు గ్రామస్తులతో కలిసి వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి ములకలపల్లి గ్రామానికి ఎప్పుడు రాని విధంగా ఆకేరు వరదరావడంతో తన వంతు సహాయంగా 110 కుటుంబాలకు బియ్యం నిత్యవసర సరుకులను అందజేశానని. ఇలాంటి పరిస్థితుల్లో దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని మానవసేవే మాధవసేవ అనే సంకల్పంతో సహాయం చేశానని వరద బాధితులు ఎలాంటి అధైర్య పడకూడదని, పంట నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ నాయకత్వంలో అధికారులచే సర్వే నిర్వహించి ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం అందించడం జరుగుతుందని రైతుల కష్టం తెలిసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆకేరు ప్రవాహానికి కొట్టుకపోయినా స్తంభాలను ట్రాన్స్ఫారాలను విద్యుత్ అధికారులతో పనులు త్వరలో పూర్తి చేస్తారని ఒక్క ములకలపల్లి గ్రామానికి సుమారు 100 కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నష్టపోయిన ప్రతి కుటుంబానికి రైతులకు నష్టపరిహారం అందిస్తారని అన్నారు. పంపిణీ కార్యక్రమంలో కొరవి డోర్నకల్ సమన్వయకర్త కాల రవీందర్ రెడ్డి బత్తుల శ్రీనివాస్. డి ఎస్ జగదీష్. నాగేశ్వరరావు మహేందర్ హనుమ ములకలపల్లి సర్పంచ్ రాంప్రసాద్ తాళ్లూరి రామయ్య ఉపసర్పంచ్ శేషయ్య ఎడమ కంటి రవి నజీర్ వంకాయలపాటి రామారావు మంద రామారావు అభి నజీర్. ఆంగోత్ వెంకన్న శేఖర్ జానీ అనిల్ పాల్గొన్నారు.



పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో బమ్మెర పోతన సమాధిని సందర్శించి, అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, వారితో పాటు పాలకుర్తి తహసిల్దార్ కే శ్రీనివాస్, ఆర్ ఐ రాకేష్, ఎంపీడీవో రాములు, తదితరులు పాల్గొన్నారు.

-పాలకుర్తి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):

## ఘనంగా పౌష్టికాహార మహోత్సవాలు



**బైరెడ్డి పల్లి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** సెప్టెంబరు ఒకటవ తేదీ నుంచి 30వ తేదీ వరకు బైరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు 'ఉన్న 73 అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహార మానోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ మాధవి లత తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం నెల్లిపట్ల గ్రామ పంచాయ తీలోని 6 అంగన్ వాడి కేంద్రాలలో పౌష్టికాహార మహోత్సవ కారక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీలోని గర్భవతులు, బాలింతలు, లబ్దిదారులకు సూచనలు ఇచ్చి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాధవిలత సూపర్వైజర్ రమాదేవి,నెల్లిపట్ల పంచాయతీలోని అందరూ అంగన్వాడి టీచర్లు ఆరోగ్య శాఖ సిబ్బంది పాలొన్నారు.

## విశ్వ కర్మ పథకాన్ని.. రజకులు సద్వినియోగం చేసుకోండి

### మల్లేశ్వరపు రాజేశ్వరి పిలుపు





**హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా గల బడుగు బలహీన వర్గాలు జాతులకు పూర్తిగా వృత్తి మీద ఆధార పడిన వాళ్లకు వారి వృత్తి లో నైపుణ్యత పెంచడానికి, వారికి ఆర్థికంగా సాయం అందించడానికి దేశ జనాభాలో సగానికి పైగా జనాభాకు ఉపయోగ పడేవిధంగా అమలులోకి తెచ్చిన పథకం. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం దేశం లోని వెనుకబడిన తరగతులు 18 కులాల చేతివృత్తుల వారికి 2028 సంవత్సరము వరకు అవకాశం కల్పించింది. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం 13 వేల కోట్ల రూపాయలు కేటాయించింది రాజేశ్వరి తెలిపారు. విశ్వకర్మ పథకంలో చేరిన వారికి ప్రత్యేక మైన శిక్షణ ఇచ్చి దానికి గుర్తింపుగా ఒక సర్టిఫికెట్, గుర్తింపు కార్డును అందజేస్తారు. శిక్షణ తరువాత వారికి ఒకటవ దశలో వారికి లక్ష రూపాయలు రెండవ దశలో వారికి రెండు లక్షల రూపాయలు కేవలం ఐదు శాతం వడ్డీతో రుణాలు అందచేస్తారు. హైదరాబాద్ లో ముఖ్యముగా నిరంతరం వృత్తి మీద ఆధారపడే రజకుల సంభంధించి అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడమైనది. కానీ ఇప్పటికి కూడా తెలంగాణ లో ఈ పథకాన్ని ఎక్కువ మంది చేరలేక పోయారు. కావున ఇప్పటికైనా తెలంగాణలోని ప్రతి రజకుడు ఈ పథకము నందు చేరి లబ్ది పోంది, వారి జీవితంలో వెలుగులు నింపుకోవాలని ఈ సమావేశంలో పాల్గొన్న మల్లేశ్వరపు రాజేశ్వరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. సుమతి అధ్యక్షతన ఎమ్మెస్సార్ ఆఫీస్ నందు జరిగినది. ఈ కార్యక్రమానికి జిహెచ్ఎంసి జాయింట్ కలెక్టర్, మరియు బ్యాంకర్స్, బీసీ వెల్ఫేర్ ఆఫీసు ఇందుకు సంబంధించి అనేకమంది అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం నందు మల్లేశ్వరపు రాజేశ్వరి, రాష్ట్ర బిజెపి ఓబీసీ రజక సెల్ కన్వీనర్, రాష్ట్ర కో కన్వీనర్ అల్లంపల్లి, తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ మావూరపు నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపల్లి రాజశేఖర్, గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బండిరాల చంద్రమోహన్, ఖజానా దొభీఘాట్ చైర్మన్ ఆందోల్ సాయి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్ష్యల నేపత్యంలో.. జర్నలిస్టు కుటుంబంపై దాడి

## పాత కేసులు వాపసు తీసుకోండి లేదంటే చంపేస్తామని హెచ్చరిక



**చౌడేపల్లి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం, చారాల గ్రామపంచాయతీ చారాల యస్సి కాలనీ కి చెందిన జర్నలిస్ట్, చౌడేపల్లి న్యూస్ రిపోర్టర్ ఉత్తరాది హరిప్రసాద్,అతని కుటుంబ సభ్యుల పై పాత కక్ష్యలతో అదే గ్రామానికి చెందిన కోలాటం హరిక్రాంత్ ,కుళ్ళాయి విజయ్ కుమార్ అనే ఇద్దరూ కలసి దాడిచేశారని జర్నలిస్ట్ ఉత్తరాది హరిప్రసాద్ భార్య ఉత్తరాది గీత అన్నారు.బాదితురాలి కథనం మేరకు చారాలకు చెందిన అడవి రమణ అనే కుళ్ళాయి రమణ మాజీ నక్సలైట్ గా చెలామణి అవుతూ ఉత్తరాది గీత వాళ్ళ పెదనాన్నకు చెందిన భూమి దుర్గ సముద్రం గ్రామపంచాయతీ ,దుర్గసముద్రం రెవిన్యూ సర్వే నెంబర్ 635/12 విస్తీర్ణం 2.77 ఎకరాలు భూమిని నకిలీ పత్రాలు సృష్టించుకొని భూమిని ఆక్రమించుకున్నారు.ఈ విషయం పైన గతం లో ఉత్తరాది హరిప్రసాద్ వార్తాకథనాలు రాశాడని అతడిని చంపాలని ప్రయత్నం చేశారు.ఆ తర్వాత 2020 వ సంవత్సరంలో అడవిరమణ అతని అనుచరులు కలసి ఉత్తరాది హరిప్రసాద్ ను చంపాలని అతని పొలం వద్ద నాటుబాంబులు పెట్టినారు.అప్పుడు ఉత్తరాది హరిప్రసాద్ కు చెందిన పెంపుడు కుక్కలు రెండు చనిపోయాయి. అప్పుడు కూడా చౌడేపల్లి పోలీస్టేషన్ లో కేసునమోదు చేశారు.ఐతే ప్రస్తుతం కోర్టు పరిధి లో ట్రయల్ లో ఉన్నాయి.వాటితో పాటుగా ఇంకనూ మూడు కేసులు ఉన్నాయి.అన్ని కేసులు వాపసు తీసుకోవాలని లేని పక్షంలో మీ కుటుంబ సభ్యులను అందరిని చంపేస్తాం అంటూ అడవి రమణ కుమారుడు విజయ్ కుమార్, అతని బామర్ధి కోలాటం హరిక్రాంత్ ఇద్దరూ కలసి పూటుగా మద్యం సేవించి ఇంటిదగ్గర ఉన్న కుళ్ళాయి మునిరాజ ను కొట్టడం జరిగింది.ఐతే ఈ విషయం పైన చౌడేపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు.ఉత్తరాది గీత తన అన్న కుళ్ళాయి మునిరాజ వాళ్ళ ఇంటికి వెళ్ళింది.ఆరుబయట కూర్చొని టీ త్రాగుతుండగా కోలాటం హరిక్రాంత్ సూర్య అనే అతను ఉత్తరాది గీతను చూస్తూ, నీ మొగుడికి చెప్పు కేసులు వాపసు తీసుకోకపోతే ఆ నాకొడుకుని చంపేస్తామని చెప్పు అని అన్నాడు.ఐతే మాటమాట పెరిగి కుళ్ళాయి విజయ్ కుమార్ వచ్చి ఉత్తరాది గీత ను,వాళ్ళ అన్న మునిరాజును,వాళ్ళ వదిన రోజాపై దాడిచేశారు.ఈ ఘర్షణలో కుళ్ళాయి మునిరాజను క్రిందవేసి తొక్కడం తో కాలు ఎముక విరిగింది.ఈ క్రమం లో కోలాటం హరి గీత ను ఎదరొమ్ముపై ఎగిసి తన్నడం జరిగింది.ఐతే గతం లోనే గీతకు గుండె ఆపరేషన్ జరిగింది. వెంటనే చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని ప్రథమచికిత్స చేయించారు.తర్వాత పోలీస్టేషన్ కు వెళ్ళి ఫిర్యాదు చేశారు.ఐనా ఉత్తరాది గీతకు ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉండటం తో ఆవిడను, కుళ్ళాయి మునిరాజును మెరుగైన చికిత్స కోసం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేశారు.

# గురుకులంలో పార్ట్ టైం ఉద్యోగుల తొలగింపు..?

### తెలంగాణ రాష్ట్ర గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నర్సింలు



**సిద్ధిపేట, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకులలో పనిచేస్తున్న పార్ట్ టైం ఉద్యోగులను తొలగించడం అన్యాయమని తెలంగాణ రాష్ట్ర గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల నర్సింలు అన్నారు. బుదవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఒప్పంద ప్రాతి పదికన నియమితులైన పార్ టైమ్ ఉద్యోగులు తమ విధులను గత ఐదారు సంవత్సరాల నుండి నిజాయతీ నిర్వహిస్తున్న వారిని ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తొలగించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం సరికాదని అన్నారు. పార్ టైమ్ ఉద్యోగులే కానీ, రెగ్యులర్ టీచర్స్ తో సమానంగా పిల్లల విద్యాభివృద్ధికి తోడ్పాటును అందిస్తూ సమానంగా పనిచేస్తున్నామనీ తెలిపారు. సుమారు ఆరు వేల మంది పార్ టైమ్ ఉద్యోగులకు మూడు నెలల కాలం నుండి జీతాలు కూడా ఇవ్వకుండా, నేడు అర్ధంతరంగా మమ్మల్ని విదుల నుండి తొలగించడం ఎంతవరకు సమంజసమో చెప్పాలని డిమాండ్ చేశారు. పిల్లల విద్యా అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాసే కుట్రగా భావిస్తున్నమన్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సి ఓ ఇ లు అంకిత భావంతో పనిచేస్తున్న వారిని మంచి బోదకులుగా గుర్తించి అసోసిమెట్ నియమించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మంచి ఆహారం అందించాలని అన్నారు. మరుగున పడుతున్న స్పోర్ట్స్ అకాడమీని కొన సాగించాలన్నారు. ఎస్.సి గురుకులాల్లో బ్రహ్మకుమారి ఆధ్యాత్మిక సంస్థచే మానసిక రుగ్మతల విద్యను ఒప్పందంతో నడిపిస్తున్న విధానమును రద్దుచేసి అర్హులైన సైకాలజిస్ట్ సీనియర్ ఉపాధ్యాయులచే క్లాస్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. గురుకులాలో తొలగించిన పార్ట్ టైం ఉద్యోగులను తిరిగి వేంటనే విధిలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# 200 కోట్లతో.. రేణిగుంట రైల్వే స్టేషన్ ఆధునీకరణ



## తిరుపతి నగరానికి తలమానికంగా రైల్వే స్టేషన్

**తిరుపతి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** తిరుపతి ఎంపీ డాక్టర్. మద్దిల గురుమూర్తి నేడు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించారు. రైల్వే స్టేషన్ డైరెక్టర్, ఇంజనీరింగ్ అధికారులు స్టేషన్ నిర్మాణ పనుల గూర్చి ఎంపీకి వివరించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్టేషన్ నిర్మాణాల పురోగతి, రైల్వే అండర్ బ్రిడ్జిలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిల గురించి రైల్వే ఇంజనీరింగ్ విభాగం వారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తిరుపతి రైల్వే స్టేషన్ ద్వారా సంవత్సరానికి సుమారు 6 కోట్ల మంది ప్రయాణిస్తున్నారని వారందరికీ అనుకూలంగా ఉండే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.300 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని ఆయన అన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం నిధులు సాధించామని గత ప్రభుత్వ హయాంలోనే పనులు మొదలయ్యాయని అన్నారు. ఈ రైల్వే స్టేషన్ నిర్మాణం తిరుపతి నగరానికి తలమానికం అని అన్నారు. సిఆర్ఎస్ లెవెల్ క్రాసింగ్ 109 వద్ద నిర్మించ తలపెట్టిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ఇప్పటికే మొదలయ్యాయని, లెవెల్ క్రాసింగ్ 108 కాటన్ మిల్లు దగ్గర, లెవెల్ క్రాసింగ్ 107 హీరోహొండా షోరూం దగ్గర అండర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం కేబుల్ షిఫ్టింగ్ పనులు జరుగుతున్నాయని త్వరలో పూర్తి స్థాయిలో పనులు మొదలవుతాయని ఎంపీ తెలియజేసారు. మొత్తం రూ.200 కోట్లతో రేణిగుంట రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం నిధులు మంజూరయ్యాయని చెప్పారు.

## ఘనంగా విష్ణు సహస్ర నామ పారాయణం



**శంకరమఠం, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రావణ మాసం సందర్భంగా విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర మఠం, విద్యానగర్ ప్రాంతాలలో 60 మంది ముత్తైదువులకు తాంబూలాలు ఇవ్వడం జరిగింది.ప్రతి సంవత్సరం ముత్తైదువులకు తమ సంస్థ ద్వారా పసుపు,కుంకుమ, తాంబూలాలు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందిని,ముందు తరాల వారికి మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియచేయడమేముఖ్య ఉద్దేశమని సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి అన్నారు.ఈ కార్యక్రమంలో సత్యవతి, భారతి, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం



## పర్యావరణాన్ని కాపాడుదాం

### అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

**తిరుపతి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** వినాయక చవితి వేడుకలకు ఏర్పాట్లను పకడ్బంధంగా చేపట్టాలి అని అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ హాలు నందు అదన కమిషన్ చరణ్ తేజ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య వరసిద్ధ వినాయక ఉత్సవ నిర్వహణ, కార్యక్రమం మహోత్సవానికి చేయవలసిన ఏర్పాట్లపై శ్రీ వరసిద్ధ వినాయక మహోత్సవ కమిటీ నిర్వాహకులు, తదితరులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో వినాయక చవితి పండుగను వేడుకగా ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటులను పూర్తి చేయాలని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు జరిగే ప్రాంతాలలో డెకరేషన్,లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. శానిటేషన్, బ్లీచింగ్, త్రాగునీటి సదుపాయం, బ్యారికేడింగ్ ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల అత్యవసర వైద్య సదుపాయం నిమిత్తం మెడికల్ క్యాంపు, అంబులెన్స్, పారామెడికల్ స్టాఫ్, మందులు అందుబాటులో ఉండాలని తెలిపారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ అధికారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతి భద్రతలు ఉండేటట్లు చూడాలన్నారు. పండుగ మొదటి రోజు నుండి పెద్ద క్రేన్లు, పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఉండాలన్నారు. మట్టి గణపతి నీ పూజిస్తాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, తిరుపతి ఆర్ డి ఓ నిశాంత్ రెడ్డి, డి.ఎస్.పి.రామకృష్ణ ఆచారి, డి.ఈ.విజయకుమార్ రెడ్డి, తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ప్రతినిధులు సామంచి శ్రీనివాస్, భానుప్రకాష్ రెడ్డి, గుండాల గోపి, ఆర్.సి. మునికృష్ణ, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజీమెట్ ఆఫీసర్ డా. శ్రీనివాసులు, విద్యుత్ శాఖ డి.ఈ వాసు రెడ్డి, రవీంద్రా రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పులిహోర పంపిణీ చేసిన హ్యూమన్ రైట్స్ సభ్యులు



**పామర్రు, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** పామర్రు నియోజకవర్గం తోట్లవల్లూరు మండలం, భద్రిరాజు పాలెంలో వరదల కారణంగా గ్రామాలు నీట మునిగాయి. పునరావస కేంద్రానికి చేరుకున్న గ్రామస్తులు. నేషనల్ యాంటీ క్రైమ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా చైర్మన్ అండ్ ఫౌండర్ డాక్టర్.జె.శామ్యూల్ కిమ్ ఆదేశాల మేరకు ప్రజలకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి వెళ్ళి పులిహోర ప్యాకెట్లు వాటర్ ప్యాకెట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా హ్యూమన్ రైట్స్ సభ్యులు ఓరుగంటి శ్రీను, డొక్కు వెంకట్, కాకి రాజశేఖర్, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, కాకి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# విలువల మనిషి కోదండరాం

- ఎమ్మెల్సీ పదవిని బాధ్యతగా భావిస్తాను
- త్యాగరాయ కానసభలో ఘనంగా పౌర సన్మానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ పదవిని బాధ్యతగా భావి స్తానని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలను చట్టసభల్లో లేవనెత్తి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు యం.నర్సయ్య ఆధ్వర్యంలో ప్రొఫెసర్ కోదండరామ్ కు ఆత్మీయ పౌర సన్మానం సభ బుధవారం త్యాగరాయ గానసభలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కోదండరామ్ మాట్లాడుతూ పదవి అనేది సాధనమే కానీ అది అంతిమ లక్ష్యం కాదు అన్నారు. తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో భాగంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తానని తెలిపారు.ప్రజల కోసం జీవితాలని అంకితం చేసిన రామ్ మనోహర్ లోహియా, కర్పూరి ఠాకూర్, గుమ్మడి నరసయ్య లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ప్రజల కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

తెలంగాణ అభివృద్ధి కోసం అన్ని వర్గాలు, సమూహాలు ఉద్యమకారులతో కలిసి ఎప్పటిలాగే పనిచేస్తానని వివరించారు. తెలంగాణ ఉద్యమంలో నడిచిన వారంతా తెలంగాణ జన సమితిలో ఉన్నారు కాబట్టి పార్టీ గొప్పగా నిలబడి ముందుకు సాగుతుందని అన్నారు. విలువలకు కట్టుబడి ఉద్యమం నుంచి పని చేస్తూ వస్తున్నామని అలాంటి వారితో కలిసి పనిచేసి రాష్ట్ర అభివృద్ధికి పాడుతానని తెలిపారు. విలువలకి కట్టుబడి పని చేసిన వారు దేశ రాజకీయాల్లో అనేకమంది ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాజకీయాల్లో ఉంటేనే మార్పు సాధ్యమని ప్రజల జీవనస్థితిగతులు మెరుగుపడతాయని భావించి తెలంగాణ జన సమితిని ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. ప్రొఫెసర్ జయశంకర్ సమకాలికుడు చంద్ర శేఖర్ మాట్లాడుతూ జనంలో ఉండే వ్యక్తి జనం కోసం పనిచేసే వ్యక్తి కోదండరాం ఎమ్మెల్సీ రావడం అభినందనీయమని అన్నారు. ఆయనకు సన్మానం అంటే మాకు జరిగినట్టుగా భావిస్తామని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణతో ముడిపడి ఉన్న వ్యక్తులు ఎవరు అని వెతికితే కోదండరాం ప్రముఖంగా కనిపిస్తారని అన్నారు. ప్రజల కోసం పోరాడే వ్యక్తి ప్రభుత్వంలో ఉంటే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. సభాధ్యక్షత వహించిన జనసమితి హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య మాట్లాడుతూ కోదండరామ్ ను సన్మానించడం అంటే తెలంగాణ సమాజాన్ని, తెలంగాణ ఉద్యమకారులను సన్మానించడమేనని అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవం కోసం పనిచేసే కోదండరామ్ ను సన్మానించడం ఎంతో గొప్పగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రో. కోదండరామ్ ను వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగస్తులు, జర్నలిస్ట హౌసింగ్ సొసైటీ సభ్యులు, విద్యార్థి నాయకులు, పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. సభకు ముందు లోయర్ ట్యాంక్ బండ్ కట్టమైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ స్టేడియం, అశోక్ నగర్, జవహార్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్ నుండి వివిధ కళా బృందాలచే ర్యాలీగా త్యాగరాయ గానసభకు చేరుకున్నారు. కళాప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టి.జే.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బద్రుద్దీన్, ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మానేపల్లి లక్ష్మణ్, కోశా ధికారి ఎస్.సురేష్ కుమార్, అధికార ప్రతినిధి నాకోటి రవికాంత్, ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్, నగర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, కే రాజు, సుధాకర్, అజయ్ గౌడ్, రవీందర్ యాదవ్, వెంకటయ్య, పుష్ప, శాంతాబాయి, అశ్వత్, ఎల్లప్ప, హనుమంతు గౌడ్, మాణిక్యం, సుధాకర్, పవన్, గోవింద్ తదిత రులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కూసుమంచి, సెప్టెంబర్ 4(నిఘా న్యూస్):** భారీ వర్షాలతో పోటెత్తిన వరదల్లో కొట్టుకునిపోయి మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను తెలంగాణ రెవెన్యూ,విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి బుధవారం అందజేశారు.కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో వరదల్లో మృతిచెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుటుంబాన్ని పరామర్శించి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెక్కులను వారి కుమారులు ఎస్ కె. యూసుబ్, ఎస్. కె. షరీఫ్ లకు అందజేశారు. మృతుల కుటుంబం కోరిక మేరకు కూసుమంచిలో ఇంటి స్థలం కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వం మృతుల కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూల్చివేతలకు రంగం సిద్ధం

### ఉప్పల్ పోలీసులతో డిసి సమన్వయ సమావేశం

### అక్రమ కట్టడాల కూల్చివేతల బందోబస్తుపై సమావేశం



ఉప్పల్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్): ఉప్పల్ సర్కిల్ -2 లో అక్రమ కట్టడాలు, కోర్టు తీర్పులకు అనుగుణంగా కూల్చివేతలపై బుధవారం సాయంత్రం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి ఆంజనేయులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉప్పల్ లా అండ్ ఆర్డర్ సిఐ ఎన్. ఎలక్షన్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సురేష్, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.అక్రమ కట్టడాల కూల్చివేతలకు బందోబస్తు నివ్వాలని, సమన్వయతో ముందుకు వెళ్లాలని, కూల్చివేతల వల్ల ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకూడదని సమావేశాన్ని నిర్వహించినట్లు డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. పోలీసు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపారు. కూల్చివేతల సందర్భంగా ప్రజల కూడా ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## చెరువుల్లో లేఅవుట్లు వేసిన వారిపై క్రిమినల్ కేసులు

- దమ్మాయిగూడలో చెరువుల కబ్జాలను పరిశీలించిన రంగనాథ్
- కబ్జాదారులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశం



**దమ్మాయిగూడ, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ, అంబెద్కర్ నగర్ లలో ఎఫ్ టి ఎల్,బఫర్ జోన్ పరిధిలో అక్రమంగా కబ్జా చేసి నిర్మించిన ప్రదేశాల్లో ఆకస్మికంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ తనిఖీలు నిర్వహించారు. దమ్మాయిగూడ, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాల నుంచి మూడు వైపులా చెరువును ఆక్రమించుకుని అక్రమంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన అనంతరం చెరువులో ఇళ్ల నిర్మాణం అక్రమంగా జరిగినట్లు నిర్ధారించి ఇళ్ల యజమానులకు నోటీసులు ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చెరువులో ప్లాట్లు చేసి అమ్మకాలు జరిపారనే కమీషనర్ దృష్టికి రావటంతో ప్లాట్లు చేసి అమాయక ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకున్న వ్యక్తులపైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం చెరువు సమీపంలోని కార్మికనగర్ వద్ద చెరువులో కొంతభాగాన్ని ఆక్రమించి మట్టితో నింపి చదును చేసిన స్థలాన్ని కూడా హైడ్రా కమీషనర్ పరిశీలించారు. అక్రమణదారుల పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువుల అక్రమణలతో కొద్దిపాటి వర్షాలకే చెరువు నిండి ఓవర్ ఫ్లోతో పలు కాలనీలు జలమయం అవుతున్నాయని చైర్ పర్సన్ వసుపతి ప్రణీత గౌడ్,కౌన్సిలర్ రమేష్ గౌడ్ హైడ్రా కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. హైడ్రా కమీషనర్ పర్యటనలో హైడ్రా అధికారులు, రెవెన్యూ, దమ్మాయిగూడ మున్సిపాలిటీ కమిషనర్ నాగమణి డిపిఓ శ్రీదేవి,మేనేజర్ వెంకటేశం,అధికారులు, వివిధ కాలనీ అధ్యక్షులు గోగుల రామకృష్ణ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్తలు రాసేముందు నిర్ధారణ తప్పనిసరి

- ప్రభుత్వానికి ప్రజలకు వారధులు జర్నలిస్టులు
- టెక్నాలజీ అందిపుచ్చుకొని వృత్తిలో రాణించాలన్న ఈటల





**మేడ్చల్‌కలెక్టరేట్, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మీడియా సమర్థవంతంగా పని చేయాలని మాల్కాజిగిరి నియోజక వర్గం పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో పిఐబి ప్రముఖ పాత్ర వహిస్తున్నదని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న ప్రజా సంక్షేమ పథకాలు అట్టడుగు స్థాయిలో ఉన్న వారికి కూడా చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే.ఆ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేరాయా లేదా అని నిర్ధారించుకొని వార్తలు రాయాల్సిన బాధ్యత మాత్రం పాత్రికేయులదేనని మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్‌లో పత్రికా సమాచార కార్యాలయం ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్తలాప్ – వర్క్ షాప్ లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమగ్ర సమాచారం మీడియా ద్వారా ప్రజలకు చేరవేయడంలో పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి) ప్రముఖ పాత్ర పోషిస్తోందని ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అమలు అవుతున్నాయో దానికి సంబంధించిన ఫీడ్ బ్యాక్ అందించాల్సిన బాధ్యత పాత్రికేయులదేనని కలెక్టర్ అన్నారు. జర్నలిస్టులు నైతిక విలువలు పాటిస్తూ, ఖచ్చితమైన వార్తలను సేకరించి ప్రజలకు మరిన్ని మంచి వార్తలు అందేలా చూడాలని, మనం వార్తలు రాసే ముందు నిర్ధారణ చేసుకోవడం చాలా ముఖ్యమని రచన జర్నలిజం కాలేజీ ప్రిన్సిపల్ ఉమా మహేశ్వర రావు అన్నారు. డిజిటల్ యుగంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకుంటూ వార్తలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డి, మేడ్చెల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పత్రికా సమాచార కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ డా. మానస్ కృష్ణ కాంత్ పిఐబి అధికారులు గాయత్రి, శివ చరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పర్యాటక ప్రాంతంగా...

# పాల్కురికి సోమనాథుని సమాధి

**కర్ణాటక పర్యాటక శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ వ్యక్తిగత కార్యదర్శి మహంతేశ్ బీరాదార్**

**పాలకుర్తి, సెప్టెంబరు 4(నిఘా న్యూస్):** కల్య లోని పాల్కురికి సోమనాథ సమాది ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు కర్ణాటక పర్యాటక శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ వ్యక్తిగత కార్యదర్శి మహంతేశ్ బీరాదార్ తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం కర్ణాటక రాష్ట్రం రామనగర జిల్లా మాగడి తాలూకా కల్య గ్రామంలోని పాల్కురికి సోమనాథ సమాధిని మహంతేష్ సందర్శించారు. తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుడు సమాధి పొందిన ప్రదేశం కల్య. పాల్కురికి సోమనాథుడు బసవ పురాణాన్ని తెలుగులో రచించిన విషయం అందరికి విదితమే. కర్ణాటకకి చెందిన సామాజిక – ఆధ్యాత్మిక తత్వవేత్త .బసవన్న పౌరాణిక జీవిత చరిత్రను పాల్కురికి సోమనాథుడు బసవ పురాణం పేరిట తెలుగులో రాసిన విషయం విదితమే. ఈ సందర్శన వివరాలను మంత్రికి నివేదిక అందజేస్తానని మహంతేశ్ మీడియాకు తెలిపారు.




పాల్కురికి సోమనాథుడి సమాధి అభివృద్ధిపై కర్ణాటక ముఖ్యమంత్రి

# బతుకమ్మ కుంటలో కబ్జాల కూల్చివేత..!

### బతుకమ్మ కుంటను సందర్శించిన హైడ్రా బృందం

### రెవెన్యూ అధికారులతో కలిసి సర్వే







**అంబర్‌పేట, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** అంబర్ పేట మండలంలోని బతుకమ్మ కుంటను హైడ్రా అధికారుల బృందం సందర్శించి రెవెన్యూ అధికారులతో కలిసి సర్వే నిర్వహించింది. బతుకమ్మ కుంటలో ఆక్రమణాలను తొలగించి, కుంట స్థలాన్ని పరిరక్షించాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. మహిళలు బతుకమ్మలను వేయడానికి వీలుగా గతంలో మాదిరి లేక్‌ను అభివృద్ధి చేయాలని,స్థానిక ప్రజల సౌకర్యార్థం పార్కును వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని విహెచ్ కోరారు. దీంతో ఆగస్టు 22వ తేదీన హైడ్రా కమీషనర్ రంగనాథ్ బతుకమ్మ కుంటను స్వయంగా సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అయితే బతుకమ్మ కుంట ప్రైవేట్ పట్టా స్థలమని, అక్కడ కుంట లేదని బిఆర్‌ఎస్ నేత ఎడ్ల సుధాకర్ రెడ్డి కమిషనర్ రంగనాథ్ ను కలిసి దానికి సంబంధించిన డాక్యుమెంట్లను అందజేశారు. ఇరు వర్గాల వాదనలు విన్న హైడ్రా అధికారులు బుధవారం బతుకమ్మ కుంటను సందర్శించి అంబర్ పేట డిప్యూటీ తాసిల్దార్ బలరాం, సర్వేయర్ కిరణ్, ఆర్ఐ బిక్షపతిలతో కలిసి సర్వే నిర్వహించారు. సర్వేకు సంబంధించిన వివరాలను హైడ్రా కమిషనర్ కు విన్నవించి త్వరలో బతుకమ్మ కుంట అక్రమణాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. అంబర్ పేట బతుకమ్మ కుంట చుట్టుపక్కల వెలసిన అక్రమణాలను తొలగించే దిశగా హైడ్రా అధికారులు కసరత్తు చేస్తున్నట్లు విశ్వసినీవర్గాల ద్వారా తెలిసింది. ప్రధానంగా బతుకమ్మ కుంట పరిసరాల్లోని శాంతినగర్, వైభవ్ నగర్, సీజన్స్ హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో వెలసిన ఆక్రమణాలపై హైడ్రా అధికారులు దృష్టి సారించినట్లు తెలిసింది. గతంలో అంబర్ పేట తహసిల్దార్‌గా చంద్రారెడ్డి ఉన్న సమయంలో బతుకమ్మ కుంటను ఆనుకొని ఉన్న శాంతినగర్ బస్తీలో వెలసిన ఆక్రమణాలను రెవెన్యూ అధికారులు జెసిబిలతో తొలగించారు. ఆ తర్వాత వచ్చిన తహసిల్దార్లు శాంతినగర్ బస్తీ వాసులకు నోటీసులను సైతం అందజేశారు. ఈ విషయాలను పరిగణలోకి తీసుకున్న హైడ్రా అధికారులు శాంతినగర్, వైభవ్ నగర్, సీజన్స్ హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో సర్వే నిర్వహించి ఆక్రమణాలను తొలగించేందుకు రంగం సిద్ధం చేసిన సమాచారం.



## అక్రమ నిర్మాణాలపై అధికారులకు హైడ్రా వార్నింగ్

**మల్కాజిగిరిలో చెరువుల కబ్జాను పరిశీలించిన రంగనాథ్**

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 4 (నిఘా న్యూస్):** హైడ్రా చేపట్టిన కార్యక్రమంలో బాగంగా బుధ వారం కమిషనర్ రంగనాధన్ మల్కాజిగిరి సర్కిల్ పరిధి మిర్జాల్ గూడ కాలనీ వాసుల పిర్యాదు మేరకు చిన్మయ స్కూల్ రోడ్డు అక్రమణలను పరిశీలించారు. దీనిపై స్థానిక అధికారులతో మాట్లాడారు. వెంటనే నోటీస్ లు ఇచ్చి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు చేశారు. నిర్మాణ యజమానులతో కూడ ఆయన మాట్లాడారు. తమ పిర్యాదుపై వెంటనే స్పందించిన కమిషనర్ కు మిర్జాలగూడా వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీరామ్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, పెరుమాళ్, రంనాథ్, డేనియ తదితరులు కృతజ్ఞతలు చెప్పారు.

## మేడారం కోర్టు న్యాయవాదులకు సర్టిఫికెట్ అందజేత



**ధర్మపురి, సెప్టెంబర్4(నిఘా న్యూస్):** ధర్మారం మండలం నంది మేడారం జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కాసుగంటి లక్ష్మణ్ కుమార్ హాజరై నూతనంగా ఏర్పడిన నంది మేడారం కోర్టు న్యాయవాదులకు అసోసియేషన్ సర్టిఫికెట్ ను అందజేశారు.వారి వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షులు నారా అశోక్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఆకారి రాజేశం,సీనియర్ ఈసీ సభ్యులు గడ్డం.లింగారెడ్డి,ఈదుల ప్రదీప్ రెడ్డి,స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ భీమారపు సంపత్ కుమార్,న్యాయవాదులు బొండ్ల గణేష్,రజిత పాల్గొన్నారు.

## అలుగు పారుతున్న మేడ్చల్ పెద్ద చెరువు



**మేడ్చల్, సెప్టెంబర్ 4(నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పెద్ద చెరువు అలుగు పారడంతో షామీర్పేట్ పెద్ద చెరువులోకి వెళ్తున్నాయి. మార్గమధ్యంలో కిష్టాపూర్‌కు వెళ్లే రహదారి మధ్యలో బ్రిడ్జి పైనుండి నీళ్లు వెళ్లడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఇలాగే ఉత్పన్నమవుతుంది తప్ప ఈ బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం మాత్రం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నీళ్లలోనుండి వెళ్లాలంటే తమ వాహనాలు పాడవుతున్నాయని, నీళ్లు వచ్చే వేగం ఎక్కువైతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపాలని కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com